RNI Reg-No.APTEL/2005/19204 ESTD : 1996

# నేటి మనదేశమ్

తెలుగు దినపత్రిక

Simultaneously published from Tirupati, Vijayawada, Visakhapatnam & Hyderabad

సంపుటి :21 సంచిక 153 తిరుపతి సంపాదకులు: కె.యస్.రంగశాయి బుధవారం 3-6-2026 పేజీలు :8 వెల: 1-00

శ్రీ పరాభవ నామ సంవత్సరం, ఉత్తరాయణం, గ్రీష్మరుతువు,జ్యేష్ఠ మాసం, తిథి॥ తదియ సా॥6.43, పూ.షా రా॥10.56, వర్జ్యం ఉ॥7.05 - 8.51, దుర్ముహూర్తం ఉ॥ 11.31-12.23, శుభ సమయం ఉ॥ 10.30-12.00, రాహుకాలం మ॥12.00-1.30, సూర్యోదయం ఉ॥ 5.28, సూర్యాస్తమయం సా॥ 6.27 గం॥

## వేలేరుపాడులో అగ్నిప్రమాదం

### ఇద్దరు మహిళల సజీవ దహనం

**ఏలూరు, జూన్ 2 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** వేలేరుపాడులో మండలంలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. వేలేరుపాడులో జరిగిన అగ్నిప్రమాదంలో ఇద్దరు మహిళలు ప్రాణాలు కోల్పోగా, రెండు పూరిళ్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. ఈ ఘటనపై పోలీసులకు, అగ్నిమాపక అధికారులకు సమాచారం అందజేశారు. సమాచారం అందగానే సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పూరిళ్లలో ఒక్కసారిగా మంటలు ఒక్కసారిగా వ్యాపించాయి. మంటలు భారీగా ఎగసిడపటంతో ఇళ్లలో ఉన్న ఇద్దరు మహిళలు బయటకు రాలేక మృతి చెందినట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ప్రమాదానికి గల కారణాలపై అధికారులు విచారణ చేపట్టారు.




## సర్ ప్రక్రియపై అప్రమత్తంగా ఉండాలి

- కూటమి నేతలతో సమన్వయం చేసుకుని సాగాలి
- మన ఓట్లు తీసేందుకు గొడ్డలి పార్టీ కుట్ర చేసే యత్నం
- ప్రతి ఒక్కరూ సైకిల్ వాడాలి..నేరుగా ప్రజలను కలవాలి
- పని చేయని వారిని నిర్మొహమాటంగా పక్కన పెట్టేస్తా
- ఎస్ఐఆర్‌పై వర్క్ షాప్‌లో సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు

**అమరావతి, జూన్ 2 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) సమయంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని తెదేపా ఎమ్మెల్యేలకు ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు, సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. జనసేన, భాజపాతో కలిసి సమన్వయం చేసుకొని 'సర్'ని పర్యవేక్షించాలన్నారు. తెదేపా ప్రధాన పార్టీగా ఉన్నందున పూర్తి అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. 'సర్'పై తెదేపా ఎమ్మెల్యేలకు చంద్రబాబు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఎస్ఐఆర్‌పై వర్క్ షాప్‌లో ఏపీ సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. శిక్షణ తరగతులకు హాజరుకాని నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 2002 తర్వాత ఓటర్ల జాబితా సవరణ జరుగుతోంది. మన ఓట్లు తీసేసి.. వాళ్ల ఓట్లు పెట్టేలా కుట్రలకు గొడ్డలి పార్టీ వెనుకాడదు. 'సర్' సమయంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి. మాకేం సంబంధం

మిగతా 2లో..

## జనసేన పుట్టిందే తెలంగాణలో

- అందుకే ఇక్కడి ఎన్నికల్లో పోటీ చేస్తుంది
- ఇంకెంత కాలం ఆంధ్రావాళ్లను తిడతారు
- తెలంగాణ గడ్డపై నుంచే పోరాటం పుణికి పుచ్చుకున్నా
- తెలంగాణను వ్యతిరేకించిన వారే ఎమ్మెల్యేలుగా ఉన్నారు
- మీడియా సమావేశంలో జనసేనాని పవన్ కళ్యాణ్ స్పష్టీకరణ



**హైదరాబాద్, జూన్ 2 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** తెలంగాణలో జనసేన పార్టీ ఉంటుందని ఆ పార్టీ అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రకటించారు. తెలంగాణలో పోటీ చేస్తామని ఆయన కుండ బద్దలు కొట్టారు. మంగళవారం జూబ్లీహిల్స్‌లోని జనసేన పార్టీ కార్యాలయంలో పవన్ కల్యాణ్ మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో పవన్ కల్యాణ్ మాట్లాడారు. దేశంలో అంతర్భాగం తెలంగాణ అని స్పష్టం చేశారు. తెలంగాణను వ్యతిరేకించిన వారే.. పదవుల్లో

మిగతా 2లో..

## రాష్ట్రాలు రెండైనా తెలుగు జాతి ఒక్కటే

### తెలంగాణ ఆవిర్భావ శుభాకాంలు తెలిపిన సిఎం, డిప్యూటి సిఎం



**అమరావతి, జూన్ 2 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు శు భాకాంక్షలు తెలియజేశారు. ప్రాంతాలుగా రెండు రాష్ట్రాలు ఏర్పడినా.. తెలుగుజాతి అంతా ఎప్పటికీ ఒక్కటే అని సీఎం అన్నారు. మూడున్నర కోట్ల మంది ప్రజల ఆశలు, ఆకాంక్షలతో యువత బలిదానాలతో సిద్ధించిన రాష్ట్రం తెలంగాణ అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. 'తెలుగు ప్రజలకు రెండు రాష్ట్రాలు ఏర్పడి నేటికి 12 ఏళ్లు. ప్రాంతాలుగా రెండు రాష్ట్రాలు ఏర్పడినా... తెలుగు జాతి అంతా ఎప్పటికీ ఒక్కటే. అటు తెలంగాణ, ఇటు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో పోటీ పడి దూసుకుపోవాలి. ఎంతో చరిత్ర, సాంస్కృతిక నేపథ్యం ఉన్న తెలుగు గడ్డ భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించాలి. తెలంగాణ రాజధాని హైదరాబాద్, ఏపీ రాజధాని అమరావతి ప్రపంచంలోనే అత్యుత్తమ నగరాలుగా వెలగాలి. ప్రతి తెలుగు కుటుంబానికి అభివృద్ధి ఫలాలు దక్కాలి. అత్యుత్తమ జీవన ప్రమాణాలు పొందాలి. వికసిత్ భారత్ 2047 లక్ష్యంలో మన రెండు రాష్ట్రాలు కలిసి

మిగతా 2లో..

## జూన్ 4న కేరళలోకి నైరుతి రుతుపవనాలు

- దేశవ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే ఛాన్స్
- దక్షిణాది రాష్ట్రాల్లో విస్తృతంగా వర్షాలు



**న్యూఢిల్లీ, జూన్ 2 (ఆర్ఎన్ఎ):** దేశవ్యాప్తంగా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న నైరుతి రుతుపవనాలు స్వల్ప ఆలస్యంతో కేరళలోకి ప్రవేశించేందుకు సిద్ధమవుతున్నాయి. భారత వాతావరణ శాఖ తాజా అంచనాల ప్రకారం జూన్ 4న కేరళ తీరాన్ని రుతుపవనాలు తాకే అవకాశం ఉంది. దీంతో దేశంలో అధికారికంగా వర్షాకాలం ప్రారంభం కానుంది. రుతుపవనాల రాకతో దక్షిణ భారత రాష్ట్రాల్లో వచ్చే ఆరు నుంచి ఏడు రోజుల పాటు విస్తృతంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ

మిగతా 2లో..

## అభివృద్ధిపై జగన్ నీతులు విడ్డూరం

### అమరావతిపై విషం చిమ్ముతూనే ఉన్నారు... మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**అమరావతి, జూన్ 2 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** రాజధాని అమరావతిపై వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ అనుసరిస్తున్న వైఖరిపై మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం రాజధాని అమరావతిలో మంత్రి మాట్లాడుతూ.. అమరావతి గురించి వైఎస్ జగన్ చేస్తున్న వ్యాఖ్యలు పూర్తిగా బాధ్యతారాహిత్య మైనవన్నారు. ప్రపంచ స్థాయి రాజధానిని ఐదేళ్ల పాలనలో అల్లకల్లోలం చేసింది గత వైసీపీ ప్రభుత్వమేనని ఆయన గుర్తు చేశారు. రాజధాని నిర్మాణాన్ని అర్ధంతరంగా నిలిపివేసి ఇప్పుడు అభివృద్ధిపై నీతులు చెప్పడం విడ్డూరంగా ఉందంటూ జగన్ తీరును ఈ సందర్భంగా ఆయన ఎండగట్టారు. మూడు రాజధానుల పేరుతో రాష్ట్రాన్ని అయోమయంలోకి నెట్టి.. ఇప్పుడు మావిగన్ అంటూ మాయ మాటలు



చెప్తున్నారంటూ జగన్‌పై మంత్రి రాంప్రసాద్ రెడ్డి నిప్పులు చెరిగారు. అమరావతి రైతులకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కింది గత వైసీపీ పాలనలోనే అని విమర్శించారు. రాజధాని ప్రాంతంలో అభివృద్ధి పనులు నిలిపి వేసి.. తద్వారా వేలాది కుటుంబాలను ఇబ్బందులకు గురి చేశారంటూ జగన్ తీరును మంత్రి మండిపల్లి తూర్పారబట్టారు. మరావతికి భూములు ఇచ్చిన రైతుల విశ్వాసాన్ని దెబ్బతీశారంటూ ఆ పార్టీ అగ్రనేతలపై మంత్రి నిప్పులు చెరిగారు.

ఐదేళ్ల అధికారంలో ఉండి రాజధాని అభివృద్ధికి ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదన్నారు. ఇప్పుడు అమరావతిపై అసత్యాలు ప్రచారం చేసి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారంటూ జగన్ వైఖరిని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వివరించారు. అమరావతి నిర్మాణానికి కేంద్రం, రాష్ట్రం కలిసి వేగంగా చర్యలు చేపడుతున్నాయని పేర్కొన్నారు. ఃరాజధాని అభివృద్ధిని అడ్డుకున్న వారే అవినీతి గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని మంత్రి రాంప్రసాద్ రెడ్డి

మిగతా 2లో..

## కారుణ్య నియామకాలకు కుమార్తెలూ అర్హులే

### సంచలన తీర్పు వెలువరించిన సుప్రీంకోర్టు



**న్యూఢిల్లీ, జూన్ 2 (ఆర్ఎన్ఎ):** కారుణ్య నియామకాలకు వివాహిత కుమార్తెలు కూడా అర్హులేనని సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. వివాహిత కుమార్తెను కుటుంబం నిర్వచనం నుంచి మినహాయించడం రాజ్యాంగ విరుద్ధమని స్పష్టం చేసింది. అలహాబాద్ హైకోర్టు తీర్పును కొట్టివేస్తూ, బాంబే హైకోర్టు తీర్పుతో ఏకీభవించింది. వివాహం కారణంగా అర్హత ఉన్న కూతురికి సామాజిక సంక్షేమ ప్రయోజనాలు లేకుండా చేయడం సరికాదని ధర్మాసనం అభిప్రాయపడింది. యూపీకి చెందిన ఒక వివాహిత మహిళ తన తల్లి మరణం తర్వాత రేషన్ షాప్ లైసెన్స్ కోసం దరఖాస్తు చేయగా, 'వివాహిత కూతురు' అనే కారణంతో నిరాకరించారు. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు యూపీ అధికారులను నాలుగు వారాల్లో లైసెన్స్ ఇవ్వాలని ఆదేశించింది.

## మరోసారి తీవ్రస్థాయికి ఉద్రిక్తతలు

- పశ్చిమ ఆసియాలో మళ్లీ యుద్ధ మేఘాలు
- కొలిక్కిరాని దౌత్యపరమైన ప్రయత్నాలు
- చర్చలు నిలిపేస్తున్నామని ఇరాన్ ప్రకటన
- 'హోర్ముజ్' జలసంధిని పూర్తిగా మూసివేత!!




**న్యూఢిల్లీ, జూన్ 2 (ఆర్ఎన్ఎ):** పశ్చిమ ఆసియా (మిడిల్ ఈస్ట్)లో ఉద్రిక్తతలు మరోసారి తీవ్రస్థాయికి చేరుకున్నాయి. లేబనాన్‌లో ఇజ్రాయెల్ తన సైనిక చర్యలను మరింత విస్తృతం చేయడాన్ని నిరసిస్తూ.. అమెరికాతో మధ్యవర్తుల ద్వారా జరుగుతున్న దౌత్యపరమైన చర్చలను ఇరాన్ సోమవారం

మిగతా 2లో..

## పుష్కరాలకు పకడ్బందీగా ఏర్పాట్లు

- భక్తులకు లోటు రాకుండా చర్యలు చేపట్టాలి
- పుష్కరాల ఏర్పాట్లపై సీఎం చంద్రబాబు సమీక్ష



**అమరావతి, జూన్ 2 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** పుష్కరాల్లో భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనపై దృష్టి సారించాలని సిఎం చంద్రబాబు అన్నారు. భద్రత, ట్రాఫిక్, పారిశుద్ధ్యంపై ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. గోదావరి పుష్కరాలు-2027 ఏర్పాట్లపై సీఎం చంద్రబాబు నాయుడు మంగళవారం సమీక్ష నిర్వహించారు. వెలగపూడి సచివాలయంలో మంత్రివర్గ ఉపసంఘంతో కీలక సమావేశం నిర్వహించారు. 2027 జూన్

మిగతా 2లో..

## బెంగాల్‌లో ట్రీట్మెంట్ అందడం లేదు

### అభిషేక్ బెనర్జీని హైదరాబాద్‌కు తరలిస్తాం

### మాజీ సీఎం మమతా బెనర్జీ వెల్లడి



**సోనార్‌పూర్, జూన్ 2 (ఆర్ఎన్ఎ):** పశ్చిమ బెంగాల్ రాజకీయాలు మరోసారి వేడెక్కాయి. తృణమూల్ కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ అభిషేక్ బెనర్జీపై దక్షిణ 24 పరగణా జిల్లాలోని సోనార్‌పూర్‌లో శనివారం జరిగిన దాడి రాష్ట్ర వ్యాప్తంగా కలకలం రేపింది. ఈ ఘటన తర్వాత

మిగతా 2లో..

మీశక్తిని వ్యర్థమైన మాటల్లో వృథా చేయక, మౌనంగా ధ్యానం చేయండి.. మనశ్శకిత్తని సమీకరించి ఆధ్యాత్మిక శక్తిజనకయంత్రంగా అవతరించండి.

# రైల్వే ప్రాజెక్టులు, భూసేకరణ, జాతీయ ప్రాజెక్టుల పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలి

### -పీ.జీ.ఆర్.ఎస్, రిసర్వే తదితర రెవిన్యూ కేసులకు ప్రాధాన్యత ఇవ్వాలి -జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్




**తిరుపతి,జూన్ 2 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** రైల్వే ప్రాజెక్టులు, భూసేకరణ, జాతీయ రహదారులు నిర్మాణ పనులను,భూ సమస్యలు, రెవెన్యూ పీ.జీ.ఆర్.ఎస్, రిసర్వే, 22ఏ నిషేధిత జాబితా కేసుల పరిష్కారం, మాన్యువల్ రెవెన్యూ రికార్డుల డిజిటలీకరణ, పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు,రైల్వే ప్రాజెక్ట్ పనులు,శ్రీ సిటీ ఫేస్ -2, ఎల్ జి ఫేస్-2, కొల్లాడం, ఇరుగుళం, పెద్దేటిపాకం, రాళ్లకుప్పం, స్పేస్ సిటీ ఫేస్ 1, 2,3,4, నాయుడుపేట ఫేస్ 2, వానెల్లూరు, పాగలి, రాయల్ ఎంఫిల్డ్, జాతీయ రహదారులు, వైజాగ్ చెన్నై కారిడార్ పైపు లైన్ పనులు,ఏ డీబి రోడ్డులు, దుగ్గరాజపట్నం పనులు, కృష్ణపట్నం పోర్ట్, రైల్వే ప్రాజెక్ట్ పనులు, ఏపీఐఐసీ సంబంధించి శ్రీ సిటీలోని ఎల్జి కంపెనీకి సంబంధించి భూ సంబంధిత పెండింగ్ నిర్మాణ పనులపై బుధవారం కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో.జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్. గోవింద రావ డిఆర్ఓ నరసింహులు తో కలసి వర్చ్యువల్ గా సమీక్షించారు.తిరుపతి, నెల్లూరు , చెన్నై నేషనల్ హైవే పి డి లు, రైల్వే ప్రాజెక్టు అధికారి వామన మూర్తి, సదరన్ రైల్వే అధికారి శశిభూషన్,నెల్లూరు ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ ఎల్. శివకుమార్, శ్రీ సిటీ జనరల్ మేనేజర్ భగవాన్,ఈ ఈ ఇరిగేషన్ సంబంధిత మండలాల తహసీల్దార్లు, కాంట్రాక్టర్లు,తదితర సంబంధిత అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ ,శ్రీ సిటీ ఫేజ్ -2, ఏ పి ఐ ఐ సి లోని ఎల్ జి ఫేజ్ -1,2, 3 రాయల్ ఎంఫిల్డ్,.కొల్లాడం,ఇరుగుళం,పెద్దేటిపాకం ,రాళ్లకుప్పం, శ్రీ సిటీ ఫేజ్ -1, 2,3,4, నాయుడుపేట ఫేస్ 2, వానెల్లూరు, పాగలి, ప్రాజెక్టు లకు సంబందించిన పెండింగ్ భూసేకరణ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. ప్రాజెక్టు లకు సంబందించి కోర్టులో పెండింగ్ లో ఉన్న పెండింగ్ కేసులను కూడా త్వరగా పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. వెబ్ ల్యాండ్ పై వున్న సమస్యలను సత్వరమే పరిష్కారం చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. తిరుపతి జిల్లాలో చేపడుతున్న వైజాగ్ చెన్నై కారిడార్ పైపు లైను పనులు, రైల్వే ప్రాజెక్ట్స్ పనులు పురోగతిలో ఉన్న పనులపై నడికుడి - శ్రీకాళహస్తి, ఏర్పేడు - పూడి, గుమ్మడి పూండి-గూడూరు, గూడూరు-రేణిగుంట, తిరుపతి - కాట్పడి, తిరుపతి - పాకాల, అర్కోణం - రేణిగుంట, సంబంధించిన రైల్వే ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలన్నారు. నాయుడుపేట-రేణిగుంట, రేణిగుంట- కడప రేణిగుంట నుండి చెన్నై రహదారుల పనులు పూర్తి చేయాలని భూ సేకరణకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. ప్యాకేజీ 2,3,4 ఆరు లైన్ల జాతీయ రహదారి పనులు సాగరమాల కింద చేపట్టిన వాటిని పెండింగ్ లేకుండా రెవెన్యూ డివిజనల్ అధికారులు నేషనల్ హైవే అధికారులతో సమన్వయంతో చేసుకొని నాణ్యత తో పనులు పూర్తి చేయాలన్నారు. ఎయిర్పోర్ట్, ఇస్రేర్, కరకంబాడి, ఎమ్ ఐ జి లే అవుట్ తిమ్మాజికండ్రిగ, పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఆర్డీఓలను ఆదేశించారు.ఆర్ అండ్ బి , పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, ఇరిగేషన్ ఫారెస్ట్, జల వనరుల శాఖ అధికారులు సమన్వయంతో పెండింగ్ పనులను నిర్దేశించిన గడువు లోపల పూర్తి చేయాలన్నారు. పీ.జీ.ఆర్.ఎస్. ద్వారా అందిన ప్రజా ఫిర్యాదులను నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని, పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని,రీ-సర్వే కార్యక్రమాన్ని నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేసి భూ యజమానుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని పేర్కొన్నారు. 22-ఏ నిషేధిత జాబితాలో ఉన్న కేసులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హత కలిగిన వాటిని త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. మాన్యువల్ రెవెన్యూ రికార్డుల డిజిటలీకరణ ప్రక్రియను వేగవంతం చేసి, భూ రికార్డులను పూర్తిస్థాయిలో ఆన్‌లైన్‌లో అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.అలాగే అర్హులైన రైతులకు పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీని వేగవంతం చేయాలని, ఆదేశించారు.ఈ సమావేశంలో తిరుపతి, శ్రీకాళహస్తి సూళ్లూరుపేట ఆర్డీఓలు, రామ్మోహన్, భానుప్రకాష్ రెడ్డి, దేవేంద్ర రెడ్డి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు భరత్ నాయక్, రోజ్ మాండ్, ఆర్ అండ్ బి ఎస్ ఈ రాజా నాయక్,ఎస్ ఈ పంచాయతీ రాజ్, ఎస్ ఈ, ఆర్డబ్ల్యూఎస్, విద్యుత్ శాఖ అధికారి ల్యాండ్ అండ్ సర్వే రికార్డ్స్ ఇంచార్జి రాంప్రసాద్, ఏపీఐఐసీ తిరుపతి జోనల్ మేనేజర్ విజయ్ భరత్ రెడ్డి, సంబంధిత తహసీల్దార్లు, డెప్యూటీ తహసీల్దార్లు , సెక్షన్ అధికారులు భాస్కర్, చైతన్య, భూసేకరణ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## మత్తుకు దూరంగా ఉండండి భవిష్యత్తును కాపాడుకోండి

**-గంజాయి నిర్మూలనకు తిరుపతి జిల్లా పోలీసుల ప్రత్యేక కార్యాచరణ**
**-జిల్లా వ్యాప్తంగా "మెగా గంజాయి టెస్టింగ్" కార్యక్రమాలు**
**-డ్రగ్స్ ఫ్రీ తిరుపతి జిల్లా" లక్ష్యంతో నిరంతర చర్యలు**




**తిరుపతి,జూన్ 2 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు, తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు పర్యవేక్షణలో జిల్లా వ్యాప్తంగా గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల నిర్మూలనకు పోలీస్ శాఖ విస్తృత చర్యలు చేపడుతోంది. యువతను మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడటం, సమాజాన్ని మత్తు రహితంగా తీర్చిదిద్దడం లక్ష్యంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో .భాగంగా తిరుపతి జిల్లా పరిధిలోని ప్రతి సబ్ డివిజన్‌లో సంబంధిత డీఎస్పీల ఆధ్వర్యంలో "మెగా గంజాయి టెస్టింగ్" కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. అనుమానిత ప్రాంతాలు, పరిశ్రమలు, కార్మికుల సమూహాలు మరియు ఇతర గుర్తించిన ప్రదేశాలలో గంజాయి పరీక్షలు నిర్వహిస్తూ, మత్తు పదార్థాల వినియోగాన్ని గుర్తించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు.గంజాయి పరీక్షల్లో పాజిటివ్‌గా గుర్తించిన వ్యక్తులకు కేవలం చట్టపరమైన చర్యలకే పరిమితం కాకుండా,వారి జీవితాల్లో సానుకూల మార్పు తీసుకురావాలనే ఉద్దేశంతో కౌన్సిలింగ్ కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నారు. మత్తు పదార్థాల వల్ల కలిగే ఆరోగ్య, కుటుంబ, ఆర్థిక మరియు సామాజిక దుష్పరిణామాలపై అవగాహన కల్పిస్తూ వారిని సన్మార్గంలోకి తీసుకురావడానికి పోలీసులు కృషి చేస్తున్నారు.ఈ నేపథ్యంలో బుధవారం శ్రీకాళహస్తి సబ్ డివిజన్ పరిధిలో, డీఎస్పీ పర్యవేక్షణలో, తొట్టంబేడు పోలీస్ స్టేషన్ పరిధిలోని కజారియా ఫ్యాక్టరీ మరియు వి-ఫార్మ్ పరిశ్రమల కార్మికులకు మెగా గంజాయి టెస్టింగ్ కార్యక్రమం నిర్వహించబడింది. ఎస్ఐలు, పోలీసు సిబ్బంది సమక్షంలో కార్మికులకు పరీక్షలు నిర్వహించారు.మత్తు పదార్థాల నిర్మూలనలో ప్రజలు, యువత, విద్యాసంస్థలు, పరిశ్రమల యాజమాన్యాలు మరియు తల్లిదండ్రులు పోలీస్ శాఖకు సహకరించాలని తిరుపతి జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. "మత్తుకు దూరంగా ఉండండి -- భవిష్యత్తును కాపాడుకోండి" అనే సందేశాన్ని ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని ఆయన పిలుపునిచ్చారు.మత్తు పదార్థాల వినియోగం వ్యక్తి ఆరోగ్యాన్ని మాత్రమే కాకుండా కుటుంబ వ్యవస్థను, సమాజ శాంతి భద్రతలను కూడా తీవ్రంగా ప్రభావితం చేస్తుందని ముఖ్యంగా యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి విద్య, ఉపాధి మరియు వ్యక్తిత్వ వికాసంపై దృష్టి సారించాల న్నారు. గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల నిర్మూలనకు తిరుపతి జిల్లా పోలీస్ శాఖ కట్టుబడి ఉంది. మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయాలు లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే టోల్ ఫ్రీ నెంబర్లు 1972 (ఈగల్) లేదా 112 పోలీసులకు తెలియజేసి ప్రజలు సహకరించాలని ఎస్పీ కోరారు.

## ప్రతి ఓటు కీలకమే

**- కిలివేటి సంజీవయ్య**

**సూళ్లూరుపేట ,జూన్ 2 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** సూళ్లూరుపేట నియోజకవర్గ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య గారి ఆధ్వర్యంలో బూత్ లెవల్ ఏజెంట్లకు ( బి ఎల్ వో ) స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షులు డా. కాకాణి గోవర్ధన్ రెడ్డి, తిరుపతి పార్లమెంట్ సభ్యులు గురుమూర్తి హాజరై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.కార్యక్రమానికి ముందు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాజీ మంత్రి డా. కాకాణి గోవర్ధన్ రెడ్డి గారికి ఎంపీ గురుమూర్తి గారికి పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా డా. కాకాణి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ... స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ అత్యంత కీలకమైందని, ప్రతి అర్హత కలిగిన ఓటరు తమ వివరాలను ధృవీకరించుకుని ఓటును భద్రపరచుకోవాలని సూచించారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండి ఓటర్ల జాబితాలో ఎలాంటి అక్రమాలకు తావివ్వకుండా పనిచేయాలని పిలుపునిచ్చారు.కాకాణి గోవర్ధన్ రెడ్డి స్రోలింగ్ పాయింట్స్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంపై ప్రతి ఒక్కరికీ పూర్తి అవగాహన ఉండాలి.అర్హత కలిగిన ఒక్క ఓటు కూడా తొలగించబడకుండా కాపాడుకోవాలిఓటర్ల జాబితాలో అక్రమాలు, అవకతవకలకు అవకాశం ఇవ్వకూడదు.ప్రతి కార్యకర్త తన పరిధిలోని ఓటర్ల వివరాలను పరిశీలించాలి.ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైన హక్కు.పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండి ఓటర్ల హక్కులను కాపాడాలి.కిలివేటి సంజీవయ్య స్రోలింగ్ పాయింట్స్ నియోజకవర్గంలోని ప్రతి బూత్‌లో ఓటర్ల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించాలి.అర్హత కలిగిన మన ఓటర్లందరికీ ఎన్యూమరేషన్ ఫారాలు అందేలా చూడాలి.గ్రామ, వార్డు స్థాయిలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఓటర్ల నమోదు ప్రక్రియను పర్యవేక్షిస్తాంఓటు తొలగింపులు, మార్పులు లేదా ఇతర సమస్యలు ఎదురైతే వెంటనే పార్టీ నాయకుల దృష్టికి తీసుకురావాలి. కార్యకర్తలు వచ్చే నెల రోజుల పాటు అప్రమత్తంగా ఉండి ప్రతి ఓటును కాపాడే బాధ్యత తీసుకోవాలి..పార్టీ శ్రేణులంతా సమన్వయంతో పనిచేసి ఓటర్ల జాబితాను పరిరక్షించాలి.ప్రజల హక్కులను కాపాడడంలో వైఎస్సార్సీపీ ఎల్లప్పుడూ ముందుంటుంది.ప్రతి ఓటు కీలకమైనదే.. ఒక్క ఓటును కూడా నిర్లక్ష్యం చేయవద్దు.ఎంపీ గురుమూర్తి స్రోలింగ్ పాయింట్స్ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి మూల స్తంభం.ప్రతి ఓటరు తమ ఓటు భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. ప్రక్రియలో ప్రతి కుటుంబాన్ని కలిసి అవగాహన కల్పించాలి.

## తిరుపతి జిల్లా

## జిల్లా కలెక్టర్‌తో టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రతినిధుల భేటీ



**తిరుపతి,జూన్ 2 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ తిరుపతి ప్రధాన కార్యనిర్వాహక అధికారి విజయవంత్ మాథుర్ మరియు ఆయన బృందం మంగళవారం తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్, జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు, శ్రీకాళహస్తి ఆర్డీఓ భాను ప్రకాష్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి సంస్థ చేపడుతున్న కార్యక్రమాలు, సాధించిన పురోగతి మరియు భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికలను వివరించారు.వారు మాట్లాడుతూ, సంస్థ ప్రారంభమై ఏడాది కాలం పూర్తికాకముందే వివిధ కార్యక్రమాల ద్వారా 118 నూతన సంస్థలను (స్టార్టప్‌లు) అనుసంధానం చేసినట్లు తెలిపారు. వీటిలో 28 నూతన సంస్థలు అధికారిక ఇంక్యుబేషన్ ఒప్పందాల దిశగా ముందుకు సాగుతున్నాయని వెల్లడించారు ఆవిష్కరణల విస్తరణ కార్యక్రమాల ద్వారా 855 మందికి పైగా పారిశ్రామికవేత్తలు, 264 సూక్ష్మ, చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమలు (ఎంఎస్‌ఎంఈలు), 728 స్వయం సహాయక సంఘాలను అనుసంధానం చేసినట్లు పేర్కొన్నారు. ఇన్నోట్రైబ్ నెట్‌వర్క్ ద్వారా 98 విద్యాసంస్థలు భాగస్వామ్యం కావడానికి ఆసక్తి వ్యక్తం చేసినట్లు తెలిపారు.విద్యార్థుల్లో సృజనాత్మకతను ప్రోత్సహించేందుకు ఐదుగురు యువ ఆవిష్కర్తలకు తొలి విడత ఆర్థిక సహాయాన్ని అందించి, వారి ఆవిష్కరణల నమూనా రూపకల్పనకు తోడ్పాటు అందించినట్లు తెలిపారు. ఆలోచనల పోటీలు, నాయకత్వ శిక్షణలు, మేధోసంపత్తి హక్కులపై అవగాహన కార్యక్రమాలు, ఆవిష్కరణల ప్రోత్సాహక సమావేశాలు నిర్వహిస్తూ యువతకు విస్తృత అవకాశాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.ప్రస్తుతం 15 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఆధునిక కేంద్రం ద్వారా ఇంక్యుబేషన్ సౌకర్యాలు, నమూనా అభివృద్ధి ప్రయోగశాల, శిక్షణా గదులు, స్టూడియో, సహకార కార్యాలయాలు మరియు డిజిటల్ సదుపాయాలతో సేవలు అందిస్తున్నట్లు వివరించారు.గ్రామీణ ప్రాంతాల్లో ఆవిష్కరణలు, స్వయం ఉపాధి అవకాశాలను ప్రోత్సహించే లక్ష్యంతో కుప్పం మండలంలోని వెండుగంపల్లెలో ఆర్టీఐహెచ్ రూరల్ అవుట్‌పోస్ట్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.భవిష్యత్తులో వేగంగా అభివృద్ధి చెందే నూతన సంస్థలకు మరింత మద్దతు అందించడం, ఆర్థిక వనరుల సమీకరణకు అనుసంధానం చేయడం, కేంద్ర వినియోగాన్ని మరింత విస్తరించడం, అలాగే ఎలక్ట్రానిక్స్, విద్యుత్ వాహనాలు, వ్యవసాయ మరియు ఆహార ఉత్పత్తులు, వైద్య సాంకేతిక రంగాలలో కనీసం రెండు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లను ఏర్పాటు చేయడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు.నూతన సంస్థల అభివృద్ధి, పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం, పరిశ్రమల భాగస్వామ్యం మరియు ఆవిష్కరణల విస్తరణలో ఆర్టీఐహెచ్ తిరుపతి కీలక పాత్ర పోషిస్తోందని కలెక్టర్ వారిని ప్రశంసించారు.

## సెక్యూరిటీ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులపై సూపర్వైజర్ వేధింపులు

**- మెడికల్ సూపరింటెండెంట్ కు ఫిర్యాదు**

**మదనపల్లె,జూన్ 2 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** మదనపల్లె సర్వజన బోధన ఆసుపత్రిలో పారిశుద్ధ్య సూపర్వైజర్ గా పనిచేస్తున్న గిరిబాబు కార్మికులు, సెక్యూరిటీ సిబ్బంది పైన వేధింపులకు పాల్పడుతున్నాడంటూ ఐటీయూసీ డివిజన్ కన్వీనర్ కృష్ణమూర్తి మెడికల్ సూపరింటెండెంట్ మంగళవారం ఫిర్యాదు చేశాడు. ఈ సందర్భంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ పారిశుధ్య సూపర్వైజర్ గా పనిచేస్తున్న గురిబాబు అన్ని విభాగాల్లో తలదూర్చుతూ సిబ్బందిని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాడ న్నారు. రమేష్, గంగరత్న దంపతులు ఆస్పత్రిలో సెక్యూరిటీ గార్డు గా, పారిశుద్ధ్య కార్మికురాలిగా పనిచేసుకుంటూ జీవనం సాగిస్తున్నారన్నారు. గంగరత్న రెండు రోజులక్రితం కాలుజారి కిందపడి ఆస్పత్రిలో చేరి చికిత్స తీసుకుంటోందని తెలిపాడు. ఈ విషయంలో ఎలాంటి సంబంధం లేని గిరిబాబు దంపతులిద్దరూ విధుల్లో పోట్లాడుకున్నారని అభూత కల్పన సృష్టించి, సెక్యూరిటీ రమేష్ ను విధులకు దూరంగా ఉంచేలా దుర్మార్గంగా వ్యవహరించాడని ఆరోపించాడు. అతనికి సంబంధం లేని విషయాలలో తలదూర్చుతూ కార్మికులకు, సెక్యూరిటీ సిబ్బందికి ఇబ్బందులు కలిగిస్తున్నాడని, ఈ విషయంపై విచారణ జరిపించి గిరిబాబు పై చర్యలు తీసుకోవాలని కోరాడు. ఈ మేరకు ఆర్ఎంఓ రాధిక కు సైతం ఫిర్యాదు చేసినట్లు కృష్ణమూర్తి తెలిపారు.

**Arcil**

**అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్ (ఆర్సిల్)**
**వివిధ ఆర్సిల్ ట్రస్టులకు ట్రస్టీగా వ్యవహరిస్తున్న హోదాలో**
**ఆర్సిల్ కార్యాలయం: ది రూబీ, 10వ అంతస్తు, 29, సేనాపతి బాపట్ మార్గ్, దాదర్ (పశ్చిమ), ముంబై-400 028**
**వెబ్‌సైట్: HTTPS://AUCTION.ARCIL.CO.IN; CIN-U65999MH2002PLC134884**

**ఆర్థిక ఆస్తుల సెక్యూరిటైజేషన్ మరియు పునర్నిర్మాణ మరియు సెక్యూరిటీ ఆసక్తుల అమలు చట్టం, 2002 (SARFAESI చట్టం) మరియు సెక్యూరిటీ ఆసక్తుల (అమలు) నియమాలు, 2002లోని నియమాలు 6, 8 & 9ల క్రింద అధికారాలను ఉపయోగించి ఆన్‌లైన్ ఇ-వేలం ద్వారా అమ్మకం కోసం ప్రజా ప్రకటన. సెక్యూరిటీ ఆసక్తుల (అమలు) నియమాలు, 2002లోని నియమాలు 6, 8 & 9లతో కలిపి చదవాలి.**

సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు) / హామీదారు(లు) / తనఖాదారు(లు)కు ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా, వివిధ ఆర్సిల్ ట్రస్టులకు ("ARCIL") ట్రస్టీ హోదాలో వ్యవహరిస్తున్న అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్‌కు (రిజిస్టర్డ్ అసైన్‌మెంట్ అగ్రిమెంట్ల ద్వారా ఆర్థిక ఆస్తి అప్పగింతకు అనుగుణంగా) తనఖా/చార్జ్ చేయబడిన, క్రింద వివరించబడిన స్థిరాస్తి(లు)ను, బకాయి ఉన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఛార్జీలు మరియు ఖర్చులు మొదలైనవాటితో పాటుగా వసూలు చేయడం కోసం, క్రింద వివరించిన విధంగా, ఆన్‌లైన్ ఇ-వేలం పద్ధతిలో "యథాతథంగా", "ఉన్నది ఉన్నట్లుగా", "ఏది ఉంటే అది" మరియు "ఎటువంటి ఆధారం లేకుండా" అనే ప్రాతిపదికన అమ్మడం జరుగుతుంది. ఈ అమ్మకం, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (అమలు) నియమాలు , 2002లోని నియమాలు 6, 8 మరియు 9లతో కలిపి చదవబడిన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ("చట్టం") యొక్క నిబంధనల ప్రకారం జరుగుతుంది. ("నియమాలు").

| రుణగ్రహీత పేరు / సహ-రుణగ్రహీత/లు / హామీదారు/లు / తాకట్టుదారు/లు | రుణ ఖాతా సంఖ్య & విక్రయిస్తున్న బ్యాంకు | ట్రస్ట్ పేరు | 20-06-2024 తేదీన జారీ చేసిన సర్ఫేసి నోటీసు ప్రకారం బకాయి మొత్తం | స్వాధీన రకం మరియు తేదీ / తనిఖీ తేదీ / ఆస్తి రకం మరియు ప్రాంతం | ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) / రిజర్వ్ ధర / ఈ-వేలం తేదీ మరియు సమయం |
|---|---|---|---|---|---|
| రుణగ్రహీత: మేడా సురేష్ సహ-రుణగ్రహీత: దరిషా విజయ లక్ష్మి | LP0000000106254 వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ (VHFC) | ఆర్సిల్-ట్రస్ట్-2025-018 | 13-06-2024 నాటికి రూ. 19,98,041/- + దాని పై అదనపు వడ్డీ + న్యాయ ఖర్చులు. | భౌతిక తేదీ 15-04-2025 / అభ్యర్థన మేరకు ఏర్పాటు చేయబడుతుంది / 68.94 చదరపు గజాలు | రూ. 2,62,100/- (రెండు లక్షల అరవై రెండు వేల నూట రూపాయలు మాత్రమే) / రూ. 26,21,000/- (ఇరవై ఆరు లక్షల రూపాయలు ఇరవై ఒక్క వేలు మాత్రమే) / 16-07-2026 న సాయంత్రం 5:30 గంటలకు |

వేలం వేయబడుతున్న సురక్షిత ఆస్తుల వివరణ: 68.94 చ.గ.ల విస్తీర్ణంలో డి.నెం 8/58, వార్డు నెం-8, అమ్మవారిశాల వీధి, వేంపల్లి, స.నెం. 419/1, మెయిన్ బజార్, వేంపల్లి గ్రామ పంచాయత్, వేంపల్లి మనడలం, వేంపల్లె, వేంపల్లె, వై ఎస్ ఆర్ కడప జిల్లా, ఆంధ్రప్రదేశ్, 516329

| | | | |
|---|---|---|---|
| ARCIL కు తెలిసిన పెండింగ్ వ్యాజ్యాలు | లేదు | ARCILకు తెలిసిన భారాలు/బకాయిలు | లేదు |
| బిడ్ సమర్పించడానికి చివరి తేదీ | అదే రోజు వేలానికి 2 గంటల ముందు | బిడ్ పెంపు మొత్తం: | బిడ్ పత్రంలో పేర్కొన్న విధంగా |
| డిమాండ్ డ్రాఫ్ట్ ఈ పేరు మీద తయారు చేయాలి పేరు మీద: | ఆర్సిల్-ట్రస్ట్-2025-018 | సమాన విలువకు చెల్లించబడుతుంది | |
| RTGS వివరాలు | ఆర్సిల్-ట్రస్ట్-2025-018, ట్రస్ట్ ఖాతా నెం: 57500001745590, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్, బ్రాంచ్: కమలా మిల్ ఎక్స్‌టెన్షన్ సెంటర్, ముంబై, ఐఎఫ్ఎస్‌సి కోడ్: HDFC0000542 | | |
| సంప్రదించవలసిన వ్యక్తి పేరు మరియు నంబర్ | అర్పిత్ చౌదరి ARPIT.CHOUDHARY@VASTUHFC.COM; | | |

నిబంధనలు మరియు షరతులు:

1. ఈ వేలం అమ్మకం HTTPS://AUCTION.ARCIL.CO.IN వెబ్‌సైట్ ద్వారా ఇ-వేలం పద్ధతిలో, బిడ్ పత్రంలోని నిబంధనలు మరియు షరతులకు అనుగుణంగా, మరియు అందులో పేర్కొన్న విధానం ప్రకారం నిర్వహించబడుతోంది.
2. ఇంటర్నెట్ కనెక్టివిటీ, నెట్‌వర్క్ సమస్యలు, సిస్టమ్ క్రాష్ అవ్వడం, విద్యుత్ వైఫల్యం మొదలైన వాటికి అధీకృత అధికారి ("AO")/ ARCIL బాధ్యత వహించరు.
3. వేలం యొక్క ఏ దశలోనైనా, AO ఎటువంటి కారణం చెప్పకుండా మరియు ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా బిడ్/ఆఫర్‌ను ఆమోదించవచ్చు/తిరస్కరించవచ్చు/ సవరించవచ్చు/రద్దు చేయవచ్చు లేదా వేలాన్ని వాయిదా వేయవచ్చు.
4. విజయవంతమైన కొనుగోలుదారు/బిడ్డర్, వర్తించే చట్టం ప్రకారం, తనకు/ఆమెకు/దానికి అనుకూలంగా హామీ ఇవ్వబడిన ఆస్తిని బదిలీ చేయడానికి/అప్పగించడానికి చెల్లించాల్సిన ఏవైనా చట్టబద్ధమైన బకాయిలు, పన్నులు, రుసుములు, కొనుగోలు విలువపై వర్తించే GST, స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజులు మొదలైనవాటిని భరించాలి.
5. వేలం వేయాలనుకునే బిడ్డర్లు, తమ బిడ్‌ను సమర్పించే ముందు, హామీగా ఉంచిన ఆస్తిపై ఉన్న భారాలు, దాని యాజమాన్య హక్కు మరియు చట్టబద్ధమైన బకాయిలతో సహా, ఆ హామీ ఆస్తులను ప్రభావితం చేసే క్లెయిమ్‌లు/హక్కులు/బకాయిలు మొదలైన వాటికి సంబంధించి తమ సొంత స్వతంత్ర విచారణలు/సముచిత పరిశీలన చేసుకోవాలి. ఈ వేలం ప్రకటన ARCIL యొక్క ఎలాంటి నిబద్ధతను లేదా ప్రాతినిధ్యాన్ని ఏర్పరచదు మరియు ఏర్పరచబోదు. ARCIL యొక్క అధీకృత అధికారి ఏవైనా మూడవ పక్షం క్లెయిమ్‌లు/హక్కులు/ బకాయిలకు ఏ విధంగానూ బాధ్యత వహించరు.
6. వార్తాపత్రికలో ప్రచురించబడిన వేలం ప్రకటనలో పేర్కొన్న వివరాలు, దిగువ సంతకం చేసిన వారి సమాచారం మేరకు ఉత్తమంగా తెలియజేయబడ్డాయి; అయినప్పటికీ, ఏవైనా పొరపాట్లు, తప్పుడు ప్రకటనలు లేదా లోపాలకు దిగువ సంతకం చేసిన వారు బాధ్యత వహించరు.
7. సదరు బకాయిలకు బాధ్యత వహించే రుణగ్రహీతలు/హామీదారులు/తాకట్టుదారులు, పైన పేర్కొన్న వేలం అమ్మకం నిర్వహణ గురించి, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (అమలు) నియమాలలోని 8 మరియు 9 నిబంధనల ప్రకారం ఈ అమ్మకం ప్రకటనను ఒక నోటీసుగా పరిగణించాలి.
8. పైన షెడ్యూల్ చేయబడిన వేలం ఏ కారణం చేతనైనా విఫలమైన పక్షంలో, నియమాలు మరియు చట్టంలోని నియమం 8(5) నిబంధనల ప్రకారం ఏదైనా ఇతర పద్ధతుల ద్వారా భద్రపరచబడిన ఆస్తిని విక్రయించే హక్కు ARCILకి ఉంటుంది.

**స్థలం: కడప**
**తేదీ : : 03.06.2026**

**సంతకం/-**
**అధీకృత అధికారి**
**ఆస్తి పునర్నిర్మాణ కంపెనీ (ఇండియా) లిమిటెడ్.**

# కోవూరులో హైబ్రిడ్ మహానాడు గ్రాండ్ సక్సెస్

### - కార్యకర్తల కష్టానికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నా - మహానాడు విజయోత్సవ సమావేశంలో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి

**నెల్లూరు,జూన్ 2 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన హైబ్రిడ్ మహానాడును విజయవంతం చేసిన కోవూరు నియోజకవర్గంలోని ప్రతి నాయకుడు, కార్యకర్తకు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి. హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. మహానాడు విజయోత్సవం సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్, కో-క్లస్టర్ ఇన్‌ఛార్జీలు, ఐటీడీపీ సభ్యులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు.మహానాడు విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్కరినీ వ్యక్తిగతంగా అభినందించాలనే ఉద్దేశంతో ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. త్వరలోనే మండలాల వారీగా గ్రామ అధ్యక్షులు, బూత్ కన్వీనర్లు, క్లస్టర్ ఇన్‌ఛార్జీలు, ఇతర నాయకులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి, మహానాడు విజయానికి వారు చేసిన కృషిని స్వయంగా తెలుసుకుంటానని చెప్పారు.తెలుగుదేశం పార్టీ స్థాపనకు 44 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు జయంతి వేళ మహానాడును నిర్వహించడం గర్వకారణమన్నారు. కోవూరులో మహానాడు నిర్వహించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ నిర్ణయించిన రోజునుంచే నియోజకవర్గ నాయకులు, కార్యకర్తల్లో చాలా ఉత్సాహం కనిపించిందన్నారు. అందరూ ముందుకొచ్చి మహానాడుకు విజయవం చేస్తామని చెప్పారన్నారు.అయితే ప్రస్తుత పరిస్థితుల్లో దేశ ప్రయోజనాలు, పొదుపు అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రధాని నరేంద్ర మోదీ సూచనల మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హైబ్రిడ్ మహానాడుకు రూపకల్పన చేశారని పేర్కొన్నారు. కోవూరులో భారీ స్థాయిలో నిర్వహిస్తే అయ్యే ఇంధన వినియోగాన్ని తగ్గించాలనే లక్ష్యంతో ఈ వినూత్న విధానాన్ని అమలు చేశారని వివరించారు.రాష్ట్రవ్యాప్తంగా 1,875 క్లస్టర్లలో ఆన్‌లైన్ ద్వారా మహానాడును నిర్వహించడం పార్టీ చరిత్రలో కొత్త అధ్యాయమని అన్నారు. నారా లోకేష్ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత నిర్వహించిన తొలి మహానాడు ఇదేనని పేర్కొన్నారు. ఆన్‌లైన్‌లో మహానాడు విజయవంతం కాదని విమర్శించిన వారికి తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణ, సంస్థాగత బలం ఏమిటో కార్యకర్తలు నిరూపించారని చెప్పారు. పార్టీ నాయకత్వం ఇచ్చిన ఒక్క పిలుపుకు రాష్ట్రవ్యాప్తంగా కార్యకర్తలు స్పందించి మహానాడును చరిత్రాత్మక విజయంగా నిలిపారని కొనియాడారు. నాయకుడి పిలుపును కార్యకర్తలు ఎంత కట్టుబాటుతో పాటిస్తారో ఈ మహానాడు ద్వారా రాష్ట్రానికి తెలియజేశారని అన్నారు. మహానాడు విజయానికి కృషి చేసిన కార్యకర్తలందరికీ శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని తెలిపారు.మహానాడు నిర్వహణలో ఐటీడీపీ సభ్యులు చేపట్టిన రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రత్యేకంగా ప్రశంసనీయమని తెలిపారు. అందరూ తమ బాధ్యతలను సమర్థంగా నిర్వహించి రాష్ట్రంలోనే కోవూరుకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చారని అన్నారు. క్లస్టర్ ఇన్‌ఛార్జీలు, మండల అధ్యక్షులు, నాయకులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారని పేర్కొన్నారు. తాను ప్రత్యక్షంగా లేకపోయినా ప్రతి క్లస్టర్‌లో జరుగుతున్న కార్యక్రమాలపై నిరంతరం సమాచారం అందుతూనే ఉందన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ శ్రేణులు ఇప్పటి నుంచే సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మంగళవారం విజయవాడలో జరిగే సమావేశానికి హాజరై తిరిగి వచ్చిన అనంతరం బుధవారం నుంచి మండలాల వారీగా సమావేశాలు నిర్వహిస్తానన్నారు.

# గ్రామస్థుల దౌర్జన్యాలను అడ్డుకోండి

**- రెవెన్యూ అధికారులకు ఓ బాధిత న్యాయవాది వినతి**




**చిత్తూరు,జూన్ 2 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** తమ పొలాలకు వెళ్లే దారిలో అక్రమంగా ప్రహరీ గోడ నిర్మించి ఇబ్బంది పెడుతున్న గ్రామంలోని కొందరి దౌర్జన్యాలను అడ్డుకోవాలని తవణంపల్లి మండలం ఎగువ మత్యం గ్రామానికి చెందిన నాదమునిరెడ్డి కుమారుడు, న్యాయవాది మోహన్ రంగారెడ్డి రెవెన్యూ అధికారులను కోరారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఉదయం స్థానిక ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. తవణంపల్లి మండలం ఎగువ మత్యం గ్రామంలో తమకు ... మత్యం గ్రామ రెవెన్యూ లెక్క దాఖలా సర్వే నెంబర్లు - 384/3, 385/2, 385/4, 386, 387/3 లలో మొత్తం 2.89 ఎకరాల మేర సెటిల్మెంట్ వ్యవసాయ భూమి ఉందన్నారు. గత 30 సంవత్సరాలుగా సంబంధిత భూమిలో పలు పంటలను పండించుకుంటున్నట్లు తెలిపారు. సర్వే నంబర్ - 373 లోని 0.96 ఎకరాల రస్తా పోరంబోకు ద్వారా తమ పొలానికి రాకపోకలు సాగిస్తూ వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నట్లు పేర్కొన్నారు. తమ భూమి సమీపంలోనే గ్రామస్తులు అభయాంజనేయస్వామి దేవాలయం నిర్మించారన్నారు. అంతటితో ఆగకుండా పక్కనే తమ పొలంలో ఒక సత్రాన్ని నిర్మించేందుకు తమ పొలాన్ని ఆక్రమించుకుంటున్నట్లు ఆరోపించారు. ఇందుకు తాము సమ్మతించకపోవడంతో తమ పొలానికి వెళ్లే దారికి అనుకునే ఉన్న పొలం స్థలంలో తాము లోనికి వెళ్లేందుకు వీలుకాకుండా అడ్డుగా ప్రహరీ గోడను నిర్మించి ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు వాపోయారు. ఇలా చేయడంతో తమ పొలానికే కాకుండా రస్తా పోరంబోకు ద్వారా సమీపంలోని నీలంపల్లి, జొన్నగురకల గ్రామాలవాసులకూ రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. ఇందుకు సంబంధించి జొన్నగురకుల గ్రామస్తులు సైతం ఈనెల 30 వ తేదీన జిల్లా కలెక్టరేట్ లో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. గ్రామస్తుల ఏకపక్ష నిర్ణయాలను ప్రశ్నించిన కారణంగా గ్రామస్తులందరూ తన భార్యతో పాటు, తమ్ముడు నరేష్ పై మూకుమ్మడిగా దాడికి తెగబడి గాయాలపాలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో చేసేదిలేక తాను 15 రోజుల క్రితం గ్రామస్తుల తీరును జిల్లా జాయింట్ కలెక్టర్ కు ఫిర్యాదు చేశానన్నారు. తన న్యాయమైన ఫిర్యాదును పరిశీలించిన జాయింట్ కలెక్టర్ పోరంబోకు రస్తా విషయంగా బాధితుల నుంచి అభ్యంతరాలుంటే, సంబంధిత రస్తాలో ఎటువంటి నిర్మాణాలు చేపట్టరాదని తెలిపినట్లు వివరించారు. అదే విధంగా తమ పొలంలో అక్రమంగా నిర్మిస్తున్న ప్రహరీ గోడను తొలగించాలని జెసి ఆదేశాలు జారీ చేసినా స్థానిక రెవిన్యూ అధికారులు పట్టించుకోకపోవడం దారుణమన్నారు. దీన్ని అదునుగా తీసుకున్న గ్రామస్తులు జెసి ఆదేశాలను సైతం పట్టించుకోకుండా తిరిగి నిర్మాణాలు చేపడుతున్నారని వాపోయారు. తమ గ్రామానికి చెందిన శరత్ రెడ్డి, రెడ్డప్పరెడ్డి, రాజేంద్రరెడ్డి ప్రోద్బలంతోనే ఇదంతా జరుగుతోందని ఆరోపించారు. ఈ విషయంలో తమకు న్యాయం చేయాలని స్థానిక తహసిల్దార్ ను ఆశ్రయించగా న్యాయం చేస్తానని హామీ ఇచ్చి మాట తప్పుతున్నారని తెలిపారు. న్యాయం చేయక పోగా గ్రామస్తులకే ఏకపక్షంగా తహసిల్దార్ తమనే సర్దుబాటు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామస్తుల తీరుతో పొలం దారి పూర్తిగా మూసుకుపోతోందని, వెంటనే నిర్మాణాలను ఆపించి తమకు న్యాయం చేయాలని మోహన్ రంగారెడ్డి విజ్ఞప్తి చేశారు. కాగా ఈ సమావేశంలో మోహన్ రంగారెడ్డి సోదరుడు నరేష్, మామ మునిరెడ్డి, సమీప బంధువు కృష్ణమూర్తిరెడ్డి పాల్గొన్నారు.

## చిత్తూరు జిల్లా

### అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించిన కడ పిడి



**కుప్పం, జూన్ 2 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** కుప్పం ప్రాంతంలో కడ ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను మంగళవారం పిడి వికాస్ మర్మత్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పట్టణ పరిధిలోని మునిస్వామిపురం లోని ప్రభుత్వ బీసీ, ఎస్సీ సంక్షేమ బాలుర వసతి గృహాన్ని సాంఘిక సంక్షేమ శాఖ బాలుర వసతి గృహంతో పాటు రామచంద్ర రోడ్డులోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ కళాశాల బాలికల వసతి గృహాన్ని పర్యవేక్షించారు. అలాగే హెచ్‌పి రోడ్డులోని డ్రైనేజీ పనులు, కుప్పం ప్రభుత్వ ఆసుపత్రి, గుడుపల్లి రోడ్డులో నిర్మాణంలో ఉన్న అధికారుల అతిథి గృహాన్ని పరిశీలించారు. మునిస్వామిపురం లోని ప్రభుత్వ బీసీ, ఎస్సీ సంక్షేమ బాలుర వసతి గృహాన్ని సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు, పంచాయతీరాజ్ డివిజనల్ ఇంజనీర్‌తో కలిసి సందర్శించిన పిడి వసతి గృహాల్లో విద్యార్థులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించేలా అవసరమైన మరమ్మతులు, పునరుద్ధరణ పనులు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం రామచంద్ర రోడ్డులోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ కళాశాల బాలికల వసతి గృహాన్ని పరిశీలించిన ఆయన, హాస్టల్ పరిశుభ్రత, క్రమబద్ధంగా నిర్వహిస్తున్న వార్డెన్‌ను అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థినుల కోసం ప్రత్యేక భోజనశాల ఏర్పాటు చేయాలని, వాష్‌రూమ్‌లలో కొత్త లైటింగ్ సౌకర్యాలు కల్పించాలని హాస్టల్ నిర్వాహకులు కోరగా, ఈ విషయమై సానుకూలంగా స్పందించిన పిడి అందుకు అవసరమైన నిధులు సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇస్తూ, వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేసి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కుప్పం పట్టణంలోని హెచ్‌పి రోడ్డు సాయిబాబా ఆలయం సమీపంలో జరుగుతున్న డ్రైనేజీ పనులను మున్సిపల్ కమిషనర్‌తో కలిసి పరిశీలించిన పిడి పనుల పురోగతి పై అసంతృప్తి వ్యక్తం చేశారు. పనులు ప్రారంభించే ముందు సమగ్ర ప్రణాళికతో ముందుకు వెళ్లాలని, ప్రజలకు అసౌకర్యం కలగకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను, కాంట్రాక్టర్లకు సూచించారు. పనుల నాణ్యత విషయంలో ఎలాంటి పరిస్థితుల్లోనూ రాజీ పడవద్దని స్పష్టం చేస్తూ, ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. అలాగే నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, పనుల పురోగతి, నాణ్యతపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. పనుల్లో జాప్యం లేదా నిర్లక్ష్యం సహించబోమని హెచ్చరించారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీ నిర్వహించిన పిడి నేరుగా రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలు, సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో వైద్యులను సంప్రదించేందుకు రోగులు ఎక్కువసేపు క్యూలో నిలబడాల్సిన పరిస్థితి లేకుండా టోకెన్ విధానాన్ని అమలు చేయాలని సూచించారు. అలాగే రోగులు, వారి సహాయకులు కూర్చొని వేచి ఉండేందుకు ప్రత్యేక నిరీక్షణ ప్రాంతాన్ని ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆసుపత్రి ప్రాంగణంలో క్రమబద్ధత పెంచి రద్దీని తగ్గించే చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం ఆసుపత్రి ఆవరణలోని టాటా సంజీవని కేంద్రాన్ని సందర్శించి అక్కడ అందిస్తున్న సేవలను పరిశీలించారు. తదుపరి గుడుపల్లి రోడ్డులో నిర్మాణంలో ఉన్న అధికారుల అతిథి గృహాన్ని పరిశీలించిన ఆయన, నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించారు. పనులను నాణ్యతా ప్రమాణాలతో పాటు నిర్ణీత గడువులోగా పూర్తి చేసి త్వరగా వినియోగానికి అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కడ పిడి మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన సేవలు అందించడం, ఆసుపత్రులు, ఇతర సంస్థల్లో సౌకర్యాలను మెరుగుపరచడం, అలాగే అభివృద్ధి పనులను వేగవంతం చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి వాటికి తక్షణ పరిష్కారం చూపే దిశగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.


## వైభవంగా దేవాలయాల్లో పొంగళ్ళు



**పెద్దపంజాణి, జూన్ 2 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** మండలంలోని బసవరాజుకండ్రిగలో నెలకొన్న గ్రామ దేవతలకు మంగళవారం గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఏటా గంగజాతర అనంతరం ఈ గ్రామంలో గ్రామదేవతలకు పొంగళ్ళు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ నేపథ్యంలో ఉదయం నుండి గ్రామంలోని అన్ని దేవాలయాల వద్ద మహిళలు నైవేద్యాలను అమ్మవారికి సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ పూజా కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రశాంత్ నగర్ గంగమ్మ జాతర


**- ప్రత్యేక పూజలు చేసిన చిత్తూరు ఎమ్మెల్యే తండ్రి, సోదరుడు**



**చిత్తూరు,జూన్ 2 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** కోర్కెలు తీర్చే కల్పవల్లి ప్రశాంత్ నగర్ గంగమ్మ జాతరను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ తండ్రి, జీజేఎం చారిటబుల్ ఫౌండేషన్ డైరెక్టర్ గురజాల చెన్నకేశవులునాయుడు, సోదరుడు గురజాల జీవన్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వీరికి ఆలయ ధర్మకర్తతో పాటు, జాతర నిర్వహణ కమిటీ ప్రతినిధులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ క్రమంలో వారు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక హారతి ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే తండ్రి, సోదరుడిని జాతర నిర్వహణ కమిటీ ప్రతినిధులు పూలమాల, శాలువాలతో సత్కరించారు. ప్రశాంత్ నగర్ లో జరిగిన గంగమ్మ జాతరకు చిత్తూరు నగరం తో పాటు పరిసర తమిళనాడు నుంచి కర్ణాటక నుంచి వేలాది మంది భక్తులు విచ్చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి తరించారు. వీరికి ఆలయ కమిటీ ప్రతినిధులు తీర్థప్రసాదాలను అందజేశారు. కాగా ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు సౌందర్ రాజన్, శీనయాదవ్, రాజా, జగదీష్, శేఖర్ బాబు, అంజి, రాయల్, మునిరాయల్, నరేష్, రామచంద్ర, రమేష్, వీరమని తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబు అధ్యక్షతన మంగళగిరిలో ప్రత్యేక సమావేశం

**- హాజరైన పఠాన్ ఖాదర్ ఖాన్,నాగూర్ వలి**



**మదనపల్లె, జూన్ 2 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ముఖ్యమంత్రి,పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) కార్యక్రమంపై మంగళవారం రాష్ట్రస్థాయి కీలక వర్క్ షాప్ నిర్వహించబడింది.ఈ సమావేశానికి రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు,జోనల్ ఇన్‌చార్జ్ దామచర్ల సత్యతోపాటు కలిసి రాష్ట్ర ఉర్దూ అకాడమీ వైస్ చైర్మన్,రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పఠాన్ ఖాదర్ ఖాన్,ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ గౌరవ అధ్యక్షులు నాగూర్ వలి (షో ఆఫ్ శీను) తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా పఠాన్ ఖాదర్ ఖాన్,నాగూర్ వలిలు మాట్లాడుతూ ఈ సమావేశంలో ముఖ్యంగా పార్టీ శ్రేణులు గ్రామస్థాయి నుంచి బూత్ స్థాయి వరకు అప్రమత్తంగా పనిచేస్తూ,ప్రతి అర్హుడైన ఓటరు పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా చర్యలు తీసుకునేలా సీఎం చంద్రబాబు నాయుడు దిశా నిర్దేశం చేశారని తెలిపారు.తెలుగుదేశం పార్టీ బలోపేతం,ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి కార్యకర్త కీలక పాత్ర పోషించాలని సూచించినట్లు చెప్పారు.ముఖ్యమంత్రి చంద్రబాబుతోపాటు మంత్రుల ప్రసంగాలు ఎంతో స్ఫూర్తిని ఇచ్చాయని అన్నారు. తాము కూడా క్రమశిక్షణతో పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని స్పష్టం చేశారు.

## 'మదర్ తెరిసా' విద్యార్థికి జేఈఈ - అడ్వాన్స్డ్‌లో ఉత్తమ ర్యాంక్



**పలమనేరు,జూన్ 2 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** గత మే నెలలో జరిగిన జేఈఈ అడ్వాన్స్ పరీక్షలలో పలమనేరులోని మదర్ తెరిసా జూనియర్ కళాశాల విద్యార్థి ఎంపీసీ గ్రూపు కు చెందిన కె.ఆర్ సాయి షణ్ముఖ జాతీయస్థాయిలో అనగా ఆల్ ఇండియా ర్యాంక్ 6139 సాధించినట్లు కళాశాల కరస్పాండెంట్ ఎం. రవీంద్రబాబు తెలిపారు. ఉత్తమ ర్యాంకును సాధించిన ఈ విద్యార్థిని వీరి తల్లిదండ్రులకు కళాశాల ప్రిన్సిపాల్ దివాకర్ రెడ్డి, అధ్యాపక బృందానికి కళాశాల కరస్పాండెంట్ రవీంద్రబాబు తో పాటు చైర్మన్ ఎం ఆర్ సునీల్, డైరెక్టర్ డాక్టర్ రాజేందర్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ దివాకర్ రెడ్డి, ఇతర అధ్యాపకులు అభినందించారు.

## సచివాలయాన్ని తనిఖీ చేసిన ఎంపీడీవో



**పలమనేరు,జూన్ 2 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** గంగవరం మండల పరిధిలోని కల్లుపల్లి గ్రామంలో ఉన్న సచివాలయమును అకస్మికంగా గంగవరం ఎంపీడీవో సురేష్ బాబు విజిట్ చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ పరిధిలోని సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా జిల్లా దళిత నాయకుడు సామాజిక సేవ కార్యకర్త కే. చిన్న మాట్లాడుతూ... ఎస్సీ గ్రామంలో గత సుమారు 15 రోజుల నుండి నీటి సమస్య ఉందని తెలియజేయడం జరిగిందన్నారు. వెంటనే స్పందించిన అధికారి రెండు మూడు రోజుల్లో పరిష్కరిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్, పంచాయతీ కార్యదర్శులు లక్ష్మణ్ కుమార్, సచివాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వేణుగోపాల స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు



**పలమనేరు,జూన్ 2 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** పలమనేరు పాతపేటలో వెలసియుండు శ్రీ సంతాన వేణుగోపాలస్వామి దేవస్థానం నందు అధికమాసం సందర్భంగా వేణుగోపాల స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు ముత్తైదువులు అధిక సంఖ్యలో పాల్గొని సామూహికంగా 33 స్తోత్రాలతో 33 పుష్పాలతో స్వామివారిని పూజించి స్వామి వారి నైవేద్యం సమర్పించి మహా మంగళ హారతులను ఇచ్చారు. అనంతరం భక్తులకు స్వామి వారి తీర్థ ప్రసాదాలను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ఆలయ కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ ప్రజాదరణను చూసి భయపడుతున్నారు

**- జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా పోగ్రామ్స్ కమిటీ కార్యదర్శి చైతన్య రాయల్**

**పుంగనూరు,జూన్ 2 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** జనసేన పార్టీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌పై ఆంక్షలు విధించడం లేదా ఆయన కార్యక్రమాలకు అడ్డంకులు సృష్టించడం ఎవరి వల్లా కాదని ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన పోగ్రామ్స్ కమిటీ కార్యదర్శి చైతన్య రాయల్ విమర్శించారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లో భారీ బహిరంగ సభ నిర్వహించేందుకు జనసేన పార్టీ చేసిన ప్రయత్నాలకు అనుమతులు నిరాకరించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని ఆయన పేర్కొన్నారు. బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, పవన్ కళ్యాణ్ కేవలం ఒక రాష్ట్ర నాయకుడు మాత్రమే కాదని, దేశవ్యాప్తంగా యువత, ప్రజల్లో విశేష ఆదరణ పొందిన నాయకుడని అన్నారు. అలాంటి నాయకుడి సభలకు అనుమతి ఇవ్వకుండా అడ్డుకోవడం వెనుక రాజకీయ కారణాలు ఉన్నాయని ఆరోపించారు. ప్రజాస్వామ్య దేశంలో ఎవరైనా ఏ రాష్ట్రంలోనైనా రాజకీయ కార్యక్రమాలు నిర్వహించుకోవచ్చని, దేశంలో తిరగడానికి పాస్‌పోర్ట్ అవసరం లేదని వ్యాఖ్యానించారు. పవన్ కళ్యాణ్‌కు పెరుగుతున్న ప్రజాదరణను చూసి కొందరు రాజకీయ నాయకులు భయపడుతున్నారని, అందుకే జనసేన పార్టీ కార్యకలాపాలను అడ్డుకునేందుకు కుట్రలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. తెలంగాణలో కూడా జనసేనకు ఆదరణ రోజురోజుకు పెరుగుతోందని, ఆ వాస్తవాన్ని జీర్ణించుకోలేక కొందరు నాయకులు అనవసర వివాదాలు సృష్టిస్తున్నారని అన్నారు. జనసేన పార్టీ ఎదుగుదలను ఎవరూ అడ్డుకోలేరని, ప్రజల మద్దతుతో పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడాల్సిన ప్రభుత్వాలు రాజకీయ పక్షపాత ధోరణితో వ్యవహరించడం సరికాదని, ఇలాంటి చర్యలు ప్రజల్లో వ్యతిరేకతను పెంచుతాయని చైతన్య రాయల్ హెచ్చరించారు.

## పరిశ్రమల స్థాపనకు వేగంగా అనుమతులివ్వాలి

**- స్థానిక యువతకు ఉపాధి అవకాశాలే లక్ష్యం - జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్**

**మదనపల్లె,జూన్ 2 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** అన్నమయ్య జిల్లాలో పరిశ్రమల స్థాపన, అభివృద్ధికి సంబంధించిన అనుమతులను వేగవంతం చేసి పెట్టుబడిదారులకు అనుకూల వాతావరణం కల్పించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్‌లో జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ (డీఐఈపీసీ) సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమల ఏర్పాటుకు ముందుకొస్తున్న ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు సింగిల్ డెస్క్ విధానం ద్వారా త్వరితగతిన అనుమతులు అందేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గత 35 రోజుల కాలంలో పరిశ్రమల స్థాపన, విస్తరణ, రీన్యూవల్‌ల కోసం 27 దరఖాస్తులు అందాయని తెలిపారు. వాటిలో 16 పరిశ్రమలకు సంబంధిత శాఖలు అనుమతులు, రెన్యూవల్ మంజూరు చేశాయని, మరో 10 దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయని చెప్పారు.పరిశీలనలో ఉన్న దరఖాస్తులను నిర్దేశిత గడువులోపు పరిష్కరించి అవసరమైన అనుమతులు జారీ చేయాలని పర్యావరణ పరిరక్షణ, ఫ్యాక్టరీల శాఖ అధికారులను ఆదేశించారు.చిన్న, మధ్య తరహా పరిశ్రమల ప్రోత్సాహానికి పెట్టుబడి రాయితీల కింద జిల్లాలోని ఉత్పాదక రంగానికి చెందిన 27 యూనిట్లకు రూ.3.76 కోట్ల విలువైన రాయితీల మంజూరుకు కమిటీ ఆమోదం తెలిపిందన్నారు. ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం (పిఎంఈజిపి) కింద జిల్లాలో 74 యూనిట్లకు రూ.2.26 కోట్ల మార్జిన్ మనీ విడుదల చేసినట్లు తెలిపారు. 2026-27 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు 27 యూనిట్లకు వివిధ బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరయ్యాయని పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న పీఎంఈజీపీ దరఖాస్తులను బ్యాంకులు త్వరితగతిన పరిశీలించి రుణాలు మంజూరు చేయాలని సూచించారు.

## ప్రాణరక్షణలో నైపుణ్యాలే కీలకం

**- ఎఐఎంఎస్ఆర్‌లో రెండు రోజుల అక్యూట్ క్రిటికల్ కేర్ కోర్సు**



**చిత్తూరు,జూన్ 2 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** అత్యవసర పరిస్థితుల్లో రోగుల ప్రాణాలను కాపాడేందుకు అవసరమైన క్లినికల్ నైపుణ్యాలు, వేగవంతమైన నిర్ణయ సామర్థ్యాలను పెంపొందించే లక్ష్యంతో అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ (ఎఐఎంఎస్ఆర్)లో నిర్వహించిన రెండు రోజుల అక్యూట్ క్రిటికల్ కేర్ కోర్స్ (ఏసీసీ) మంగళవారం విజయవంతంగా ముగిసింది. దేశంలోని ప్రముఖ వైద్య నిపుణుల ఆధ్వర్యంలో జరిగిన ఈ శిక్షణ కార్యక్రమంలో పీజీలు, అధ్యాపకులు పాల్గొని అత్యవసర వైద్య సేవల నిర్వహణలో ఆధునిక పద్ధతులు, ప్రాణరక్షణ నైపుణ్యాలను అభ్యసించారు.కార్యక్రమాన్ని ప్రారంభించిన ది అపోలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ హెచ్. వినోద్ భట్ మాట్లాడుతూ, అత్యవసర పరిస్థితుల్లో రోగి ప్రాణాలను కాపాడటంలో వైద్యుల అప్రమత్తత, వేగవంతమైన నిర్ణయాలు కీలకమని అన్నారు. నియమిత వైస్ ఛాన్సలర్ డాక్టర్ నితిన్ ఎం. నాగర్‌కర్ మాట్లాడుతూ, సాంకేతిక పరిజ్ఞానంతో పాటు క్లినికల్ నైపుణ్యాలు, కమ్యూనికేషన్, జట్టు సమన్వయం కూడా సమానంగా ముఖ్యమని పేర్కొన్నారు. రెండు రోజులపాటు నిర్వహించిన ఈ కోర్సులో అత్యవసర వైద్య సేవలు, క్రిటికల్ కేర్ నిర్వహణ, ప్రాణరక్షణ విధానాలపై నిపుణులు అవగాహన కల్పించడంతో పాటు పలు అంశాలపై ప్రాక్టికల్ శిక్షణ అందించారు.ఈ కోర్సులో దేశంలోని ప్రముఖ వైద్య నిపుణులు పాల్గొని అత్యవసర మరియు క్రిటికల్ కేర్ వైద్య సేవలపై విలువైన అవగాహన కల్పించారు. ఢిల్లీ ఎయిమ్స్ మాజీ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎం.సి. మిశ్రా, అపోలో ఇంద్రప్రస్థ ఆస్పత్రి సీనియర్ ట్రాన్స్‌ప్లాంట్ సర్జన్ డాక్టర్ అజయ్ కుమార్ శర్మ, ఏఎంసీకి చెందిన వాస్క్యులర్ సర్జన్ కల్నల్ మన్వేందు ఝా, డాక్టర్ దీపికా సి.ఎ., ముంబై నానావతి మ్యాక్స్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి ఎమర్జెన్సీ అండ్ ట్రామా కేర్ విభాగాధిపతి డాక్టర్ రేనాల్డో పాత్రే, అపోలో ఇంద్రప్రస్థ ఆస్పత్రి న్యూరో ఐసీయూ హెడ్ డాక్టర్ మంజుల్ అగర్వాల్, ఎయిమ్స్ న్యూఢిల్లీకి చెందిన డాక్టర్ భూమి మోత్వానీ, చెన్నై అపోలో సిమ్యులేషన్ సెంటర్ క్లినికల్ లీడ్ డాక్టర్ తిలక ముత్తయ్య, లోక్ నాయక్ ఆస్పత్రి సీనియర్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నళిని బాలా పాండే పాల్గొన్నారు.అత్యవసర పరిస్థితుల్లో రోగులకు అందించాల్సిన ప్రాణరక్షక చికిత్సలు, క్రిటికల్ కేర్ నిర్వహణ, ట్రామా కేర్, అవయవ మార్పిడి శస్త్రచికిత్సలు, ఆధునిక వైద్య విధానాలు మరియు క్లినికల్ నిర్ణయాలపై వారు విస్తృతంగా చర్చించారు. వారి అనుభవపూర్వక ఉపన్యాసాలు, ప్రాక్టికల్ శిక్షణా కార్యక్రమాలు వైద్యులు, వైద్య విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా నిలిచాయి.చివరగా నిర్వహించిన ప్రాక్టికల్ అసెస్‌మెంట్, ఆన్‌లైన్ ఎంసీక్యూ పరీక్షల్లో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఎఐఎంఎస్ఆర్ డీన్ డాక్టర్ ఆల్ఫ్రెడ్ జె. ఆగస్టీన్, అసోసియేట్ డీన్ (అకాడెమిక్స్) డాక్టర్ రమ్యా రామకృష్ణన్, అసోసియేట్ డీన్ (రిసెర్చ్) డాక్టర్ ఉషా ఎస్. అడిగ, అధ్యాపకులు, పీజీ మెడికల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఓపెన్ నేషనల్ తైక్వాండో పోటీలలో పథకాలు సాధించిన జిల్లా క్రీడాకారులు




**కందుకూరు, జూన్ 2 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** ఇటీవల కడప జిల్లాలోని ప్రొద్దుటూరు లో నిర్వహించిన ఓపెన్ నేషనల్ తైక్వాండో పోటీలలో అద్భుతమైన ప్రతిభ కనబరిచి పతకాలు సాధించారని రాష్ట్ర వైస్ప్రెసిడెంట్ మరియు జిల్లా కార్యదర్శి అబ్దుల్ సలాం తెలియజేశారు. పథకాలు సాధించిన క్రీడాకారులు వివరాలు : బాలికల విభాగంలో జూనియర్ : అండర్ 44 కేజీ కేటగిరీలో సమీన్ సుల్తాన సిల్వర్ మెడల్ సాధించింది. కేడెట్ విభాగంలో : అండర్ 42 కేజీ కేటగిరీలో పి.తేజ అక్షయ సిల్వర్ మెడల్ సాధించింది. బాలుర విభాగంలో సీనియర్ విభాగంలో అండర్ 87 కేజీ విభాగంలో పీ.విశ్వకాంత్ బ్రాంజ్ మెడల్ సాధించాడు. కేడెట్ విభాగంలో వివిధ కేజీలలో పీ.సాయి శ్రీ వాత్సవ్ మరియు డి. త్రినాథ్ బ్రాంజ్ మెడల్ సాధించారు. సబ్ జూనియర్ విభాగంలో వివిధ కేజీలలో పథకాలు సాధించినవారు ఎస్‌కె. సుఫియాన్ ఎస్‌కె.అఫ్రాన్ వి.బాలాదిత్య, ఎస్. లక్షదీప్ సాయి రెడ్డి పి.దేవాన్ష్ లు బ్రాంజ్ మెడల్ సాధించారు. ఈ క్రీడాకారులకు శిక్షకుడిగా వ్యవహరించిన పి.అఖిల్ ను మరియు క్రీడాకారులను తైక్వాండో జిల్లా అధ్యక్షులు ఉన్నం.వీరస్వామి, చైర్మన్ గోనుగుంట. వెంకటేశ్వర్లు (తిమోతి) జిల్లా కార్యదర్శి అబ్దుల్ సలాం అభినందించారు.

## తప్పుదోవ పట్టించిన చంద్రబాబు

### - వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహ్మద్ విమర్శలు




**మదనపల్లె, జూన్ 2 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** సూపర్ సిక్స్ హామీలలో భాగంగా ఇచ్చిన ఆడబిడ్డల నిధి, నిరుద్యోగ భృతి ఎప్పుడూ చెల్లిస్తారని సిఎం చంద్రబాబునాయుడు ని మదనపల్లె వైఎస్సార్సీపీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ ప్రశ్నించారు.కూటమి రెండేళ్ళ పాలనపై పార్టీ అధిష్టానం పిలుపు మేరకు చంద్రబాబునాయుడు వెన్నుపోటు పాలనకు రెండేళ్ళు,జూన్ 4 నుంచి 12 వరకు చేపట్టే నిరసన కార్యక్రమం పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం అవెన్యూ రోడ్డులోని వైకాపా కార్యాలయంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సీనియర్ నాయకులు ఎన్.శ్రీనాథ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ మనుజా రెడ్డిలు హాజరయ్యారు.ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలతో కలిసి రాష్ట్ర పార్టీ ముద్రించిన చంద్రబాబునాయుడు వెన్నుపోటు పాలనకు రెండేళ్ళు పుస్తకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో శీలం రమేష్,ఈశ్వర్ రెడ్డి,ఇర్ఫాన్ షేక్, శ్రీనివాసులు, సుధాకర్,చరణ్,కిశోర్ కుమార్ రెడ్డి,ఈశ్వర్ నాయక్,చిప్పిలి మల్లికార్జున రెడ్డి,ఎన్.ఇర్ఫాన్ ఖాన్,పాల్ చంద్రశేఖర్,శారదా రెడ్డి,నాయకులు నాగరాజ రెడ్డి,ఖాదర్, పవన్ పెద్ద సంఖ్యలో వైఎస్సార్సీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## డాక్టర్ మురళీమోహన్ జన్మదిన వేడుకలు




**మదనపల్లె, జూన్ 2 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** కాంగ్రెస్ పార్టీ పుంగనూరు నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ మురళీమోహన్ యాదవ్ జన్మదిన వేడుకలు మదనపల్లె పట్టణ యాదవ సంఘం అధ్యక్షుడు రాఘవేంద్ర యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం తిరుపతిలో ఘనంగా జరిగాయి.రాఘవేంద్ర యాదవ్ మాట్లాడుతూ మురళీమోహన్ సామాజిక సేవా కార్యక్రమాలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్నారని గుర్తు చేశారు.కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు గ్రామస్థాయి నుంచి పార్టీ బలోపేతం చేస్తున్నారని తెలిపారు.భవిష్యత్తులో యాదవ సామాజిక వర్గం అన్ని రంగాలలో రాణించడానికి ఆయన నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. డాక్టర్ మురళీమోహన్ జన్మదినం సందర్భంగా ఆయన అభిమానులు, యాదవ సంఘం కుల బాంధవులు,మిత్రులు,శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డి,నవీన్, హరిబాబు శివాజీ,మోహన్ యాదవ్, కుమార్, చక్రి యాదవ్, నంద యాదవ్ తదితరులు పాల్గొని డాక్టర్ మురళీమోహన్ యాదవ్ కు ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## నాదెళ్ల లక్ష్మీరాజ్యం అకాల మరణం మిట్స్ వర్సిటీకి తీరనిలోటు

### - ఆవేదన వ్యక్తం చేసిన అధ్యాపకులు,విద్యార్థులు
### - నేడు ఋషి వ్యాలీ క్రాస్ మిట్స్ ఫామ్ హౌస్ నందు అంత్యక్రియలు



**మదనపల్లె/ కురబలకోట, జూన్ 2 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** మదనపల్లె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్) డీమ్డ్ టు బి యూనివర్సిటీ వ్యవస్థాపకులు, ఛాన్సలర్ డాక్టర్ నాదెళ్ల విజయభాస్కర్ చౌదరి సతీమణి, ఆర్.ఆర్.ఆర్. ఎడ్యుకేషనల్ అకాడమీ ట్రెజరర్ నాదెళ్ల లక్ష్మీ రాజ్యం అకాల మరణం పట్ల విశ్వవిద్యాలయ అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు మరియు కుటుంబ సభ్యులు తీవ్ర దిగ్భ్రాంతి,ప్రగాఢ సంతాపం వ్యక్తం చేసినట్లు మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాదెళ్ల లక్ష్మీ రాజ్యం విద్యా,సేవా కార్యక్రమాల పట్ల ఎల్లప్పుడూ ప్రత్యేక ఆసక్తి కనబరుస్తూ,మానవతా విలువలను ఆచరిస్తూ అందరికీ ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు.ఆమె మరణం యూనివర్సిటీ కుటుంబానికి తీరని లోటని అన్నారు.ప్రజల సందర్శనార్థం శ్రీమతి నాదెళ్ల లక్ష్మీరాజ్యం పార్థివదేహాన్ని బుధవారం ఉదయం 10 గంటల నుండి మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ ప్రాంగణంలోని నాదెళ్ల పెద్దప్ప నాయుడు బ్లాక్‌లో ఉంచనున్నట్లు తెలిపారు.బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు, అభిమానులు ఆమెకు తమ అంతిమ నివాళులర్పించాలని కోరారు. అలాగే,నాదెళ్ల లక్ష్మీ రాజ్యం అకాల మరణం నేపథ్యంలో 3వతేదీ బుధవారం యూనివర్సిటీకి సెలవు దినంగా ప్రకటించినట్లు వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు.

## గ్రామ పంచాయతీలకు చెత్త సేకరణ వాహనాలు సరఫరా

**ములకలచెరువు, జూన్ 2 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** పారిశుద్ధ్యాన్ని నిర్మూలించేందుకు గానూ గ్రామీణ ప్రాంతాలలో తడి చెత్త పొడి చెత్తను సేకరించేందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు చెత్త సేకరణ ఎలక్ట్రికల్ ఆటోలను పంపిణీ చేస్తున్నట్లు ఎంపీడీవో రమణ ప్రకాష్ తెలిపారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలకు ఈ ఎలక్ట్రికల్ వాహనాలను సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు మంగళవారం బురకాయలకోట, కాలుపల్లి, చౌడ సముద్రం పంచాయతీలకు వాహనాలను పంపిణీ చేశారు. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు పాలగిరి సిద్ధప్ప, నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. టిడిపి మండల అధ్యక్షుడు పాలగిరి సిద్ధప్ప మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో పారిశుద్ధ్యం నివారణ కోసం రాష్ట్ర ప్రభుత్వం చెత్త సేకరణ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని తెలిపారు. చెత్త చెదారం తొలగించడం వల్ల ప్రజలు అనారోగ్యం బారిన పడకుండా ఉండేందుకు వీలుగా ఉంటుందన్నారు. వాహనాల సరఫరా కార్యక్రమంలో ఎంపీడీవో ప్రతాప్, నిజాయితీ కార్యదర్శి సుధాకర్, టిడిపి నాయకులు నాగమల్లప్ప, సుధాకర్ నాయుడు, రవి, సుబ్బు నాయుడు, మాజీ ఎంపీటీసీ సిద్దయ్య, వెంకటస్వామి, ప్రతాప్, మౌలా, తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ ఉత్పత్తుల రవాణాకు ఈ-ట్రాన్స్‌పోర్ట్ పర్మిట్ తప్పనిసరి

### - జిల్లా వ్యవసాయ వాణిజ్య, మార్కెటింగ్ అధికారి టి. త్యాగరాజు



**మదనపల్లె, జూన్ 2 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** వ్యవసాయ ఉత్పత్తుల రవాణాను మరింత పారదర్శకంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ-ట్రాన్స్‌పోర్ట్ పర్మిట్ విధానాన్ని అమలు చేస్తున్నట్లు జిల్లా వ్యవసాయ వాణిజ్య మరియు మార్కెటింగ్ అధికారి తెలిపారు.జూలై 1, 2026 నుంచి వ్యవసాయ మార్కెట్ యార్డుల పరిధిలో కొనుగోలు చేసిన వ్యవసాయ ఉత్పత్తులను ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి తరలించే సమయంలో సంబంధిత వ్యవసాయ మార్కెట్ కమిటీ ద్వారా ఆన్‌లైన్‌లో ఈ-ట్రాన్స్ పోర్ట్ పర్మిట్ జారీ చేయబడుతుందని పేర్కొన్నారు. ఈ విధానం ద్వారా వ్యవసాయ ఉత్పత్తుల రవాణా లో పారదర్శ కత పెరగడంతో పాటు మార్కెట్ ఫీజు ఎగవేతను నివారించ దానికి అవకాశం ఉంటుందని తెలిపారు. అలాగే ఉత్పత్తుల కొనుగోలు, రవాణా ప్రక్రియపై సమగ్ర సమాచారం అందుబాటులో ఉండటంతో రైతులు, వ్యాపారులకు కూడా ప్రయోజనం చేకూరు తుందని వివరించారు.వ్యాపారులు, వాలంటరీ ట్రేడర్లు, రవాణా దారులు సంబంధిత నిబంధనలకు అను గుణంగా ఈ ట్రాన్స్‌పోర్ట్ పర్మిట్ పొందిన తర్వాత మాత్రమే వ్యవసాయ ఉత్పత్తులను రవాణా చేయాలని సూచించారు. నిబంధనలను ఉల్లంఘించి పర్మిట్ లేకుండా సరుకులను తరలించినట్లయితే సంబంధిత చట్టాల ప్రకారం చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.ఈ-ట్రాన్స్‌పోర్ట్ పర్మిట్‌కు సంబంధించిన పూర్తి వివరాల కోసం రైతులు, వ్యాపారులు తమ సమీపంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శిని సంప్రదించాలని జిల్లా వ్యవసాయ వాణిజ్య మార్కెటింగ్ అధికారి సూచించారు.

## మధ్యాహ్న భోజనంలో శుభ్రత పాటించాలి

**పీలేరు,జూన్ 2 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** పాఠశాలలో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనములో శుభ్రతను పాటించాలని ట్రైనర్ రెడ్డమ్మన్నారు. మండలంలోని పాఠశాలల విద్యార్థులకు వంట వండి, వడ్డించే వారికి ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం స్థానిక మండల విద్యాశాఖ కార్యాలయంలో మండల విద్యాశాఖ అధికారినణి పద్మావతి ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్రంలో ట్రైనింగ్ తీసుకున్న మాస్టర్ ట్రైనీ రెడ్డమ్మ మాట్లాడుతూ మన పీలేరు మండలంలో ఇస్కాన్ నుంచి భోజనము వండి పంపిస్తున్నందున ఆ భోజనాన్ని సర్వ్ చేసేటప్పుడు విద్యార్థులకు మట్టిలో ఓపెన్ ఏరియాలో చెట్ల కింద లాంటి ప్రదేశాల్లో కాకుండా మూతలు పెట్టి ఉన్న పాత్రలలో బ్లౌజులు ధరించి వడ్డించాలని, జాగ్రత్తగా పెట్టాలని, పిల్లలు తినే కంచాలు క్లీన్‌గా ఉండేటట్టు, కోడిగుడ్లు ఉడికించడము రాగి జావా ఇవ్వడం వంటి విషయాలు చక్కగా సిసిహెచ్ లకు వివరించారు. మండల విద్యాశాఖ అధికారిణి పద్మావతి మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరము మన సిసిహెచ్ లకు ట్రైనింగ్ జరుగుతూ ఉంది అందులో పిల్లలకు భోజనాన్ని సర్వ్ చేసే విషయాలలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అలాగే భోజన పరంగా అన్నము సరిగా లేకపోయినా కూరలు సరిగా లేకపోయినా వెంటనే ఫోటో తీసి పెట్టాలని ఆవిషయాన్ని ఇస్కాన్ వాళ్లకు తెలియజెప్పి బాగా చేసేయటానికి, చేసేటట్టు చూస్తామని అన్నారు. జీతాల విషయం కూడా ఎంతవరకు వచ్చింది అనే విషయము అందర్నీ అడిగి తెలుసుకోవడం జరిగింది.అలాగే వచ్చిన సిసిహెచ్ లందరూ కూడా కోడిగుడ్డు ఉడికించడానికి, రాగి జావా కాంచడానికి ఇచ్చే డబ్బులు సరిపోలేదని, ప్రత్యేక అమౌంట్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలలో ప్రాథమిక, ప్రాథమికోన్నత,ఉన్నత పాఠశాల మొత్తం 84 పాఠశాల నుండి వంట వడ్డించే వారితో పాటు సి ఆర్ పి లు హాజరయ్యారు.


## మాజీ ముత్తవల్లి కుటుంబంలో విషాదం



**పీలేరు, జూన్ 2 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** పీలేరు పట్టణంలోని పెద్ద మసీదుకు చెందిన మాజీ ముత్తవల్లి, దివంగత ఖాన్ సాబ్ కుమారుడు, సలీం ఖాన్ సోదరుడు యూసుఫ్ ఖాన్ (రిటైర్డ్ ఆర్టీసీ మేనేజర్) మంగళవారం ఉదయం బెంగళూరులో కన్నుమూశారు. ఆయన మరణవార్త తెలిసి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, పట్టణ ప్రముఖులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.యూసుఫ్ ఖాన్ అంత్యక్రియలు బుధవారం మధ్యాహ్నం 1 గంటకు పీలేరులోని షుకూర్ (సీఎస్ఎన్) సినిమా థియేటర్ సమీపంలో ఉన్న వారి స్వగృహం వద్ద నిర్వహించనున్నట్లు ఆయన సోదరుడు సలీం ఖాన్ తెలిపారు. కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు పెద్ద సంఖ్యలో హాజరుకానున్నారు.

## టీచర్లకు అనువైనచోట శిక్షణ తరగతులు నిర్వహించాలి

### - డీఈఓ సుబ్రహ్మణ్యంకి ఎస్.టి.యు నాయకుల వినతి



**మదనపల్లె, జూన్ 2 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** ఈనెల నాలుగవ తేదీ నుండి సెకండ్ గ్రేడ్ ఉపాధ్యాయులకు జరిగే శిక్షణ కార్యక్రమం ఉపాధ్యాయులకు అనుకూలమైన ప్రదేశాల్లో నిర్వహించాలని ఎస్టియు అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు శివారెడ్డి,పోకల మధుసూదన మంగళవారం డిఈఓ సుబ్రహ్మణ్యంకి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర సర్వశిక్ష అభియాన్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గానికి ఒకే చోట శిక్షణ కార్యక్రమాలు నిర్వహించుట వలన అన్నమయ్య జిల్లాలోని కొన్ని మండలాలకు శిక్షణ కేంద్రం దూరంగా ఉంటున్నాయన్నారు.అందు లోను నాన్ రెసిడెన్షియల్ శిక్షణ జరుగుచున్నందున ఆరురోజులపాటు ప్రతిరోజు దూర ప్రాంతాలకు ప్రయాణించవలసి ఉన్నందున సుండుపల్లి మరియు వీరబల్లి మండలాలు రాజంపేట కేంద్రానికి వెళ్లవలసి ఉన్నందున ఆ ప్రాంతంలో బస్సు సౌకర్యం అనువుగా లేకపోవడం వలన ఈ రెండు మండలాలను రాయచోటి శిక్షణా కేంద్రానికి కలపవలసిందిగానుగుర్రంకొండ మండల ఉపాధ్యాయులను పీలేరు దూరప్రాంతమైనందున మదనపల్లికి కలపవలసిందిగా,అలాగే పుల్లంపేట పెనగలూరు మండలాలను రాజంపేటలో జరిగే శిక్షణ కార్యక్రమానికి కలపవలసిందిగా జిల్లా విద్యాశాఖ అధికారి కే.సుబ్రహ్మణ్యం మరియు సర్వశిక్ష అభియాన్ ప్రాజెక్టు అధికారి అనురాధలను వారు కోరారు.

## ప్రైవేటు బోర్లకు అనుమతి లేదు : కమిషనర్




**మదనపల్లె,జూన్ 2 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** మదనపల్లె పట్టణం సొసైటీ కాలనీలోని రామాలయం పక్కనే ప్రభుత్వ బోరు ఉంది. ఆ బోరు పక్కనే సోమవారం సాయంత్రం ఓ ప్రైవేటు ఆసుపత్రి యజమాని రీబోర్ వేస్తుండడాన్ని స్థానిక ప్రజలు అడ్డుకున్నారు. 10 మీటర్ల సమీపంలో మున్సిపల్ బోర్ ఉందని, నిభందనలకు విరుద్ధంగా మరో బోరు ఎలా వేస్తారని నిలదీశారు. దీంతో సొసైటీ కాలనీలో వివాదం నెలకొంది. రీబోర్ వేయడం వల్ల ప్రభుత్వ బోరులో నీటిమట్టం పూర్తిగా పడిపోయే ప్రమాదం ఉందని, దీనివల్ల ఈ ప్రాంతంలో ఉండే ఇళ్లకు నీటి సమస్య ఏర్పడే పరిస్థితి ఉందన్నారు. స్థానిక ప్రజలు ఆస్పత్రి వద్దకు చేరుకుని బోరును ఆపించాలని మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో మునిసిపల్ అధికారులు, సచివాలయ సిబ్బంది మునిసిపల్ బోర్ సమీపంలో బోరు వేయరాదని అడ్డుకుని బోరు వాహనాన్ని పంపించేశారు.కాగా అర్ధరాత్రి నుంచి రీ బోరు వేయడం కొనసాగించారు. స్థానిక ప్రజలు సంబంధిత సచివాలయ ఆమెనిటి సెక్రటరీకి ఫోన్ చేయడంతో మంగళవారం ఉదయం మున్సిపల్ కమిషనర్ ప్రమీల స్పందించి బోరు పాయింట్ వద్దకు చేరుకుని పని ఆపించేశారు. మదనపల్లె మున్సిపాలిటీ లో ప్రైవేటు బోర్లు వేయడానికి అనుమతి లేదని, నిభందనలు అతిక్రమించి బోర్లు వేస్తే సంబంధిత వారిపై చర్యలు తీసుకోవడంతో పాటు బోరు వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు.

## పరీక్ష కేంద్రాల వద్ద డ్రోన్లతో గట్టి నిఘా : ఎస్పీ

**మదనపల్లె, జూన్ 2 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** అన్నమయ్య జిల్లావ్యాప్తంగా ప్రస్తుతం జరుగుతున్న పదో తరగతి, ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలను అత్యంత పారదర్శకంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ అన్ని రకాల పటిష్ట చర్యలు చేపట్టింది. జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆదేశాల మేరకు పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, మాల్‌ప్రాక్టీస్‌కు అస్సలు తావులేకుండా ఉండేందుకు అత్యాధునిక డ్రోన్ కెమెరాలతో నిరంతర నిఘా ఏర్పాటు చేశాము. మదనపల్లె, రాయచోటితో పాటు జిల్లాలోని అన్ని ప్రధాన పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలను డ్రోన్ల ద్వారా పోలీసులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవకతవకలకు పాల్పడినా, పరీక్షా కేంద్రాల సమీపంలో అనుమానాస్పదంగా సంచరించినా కఠిన చర్యలు తప్పవని ఎస్పీ ధీరజ్ కునుబిల్లి హెచ్చరించారు.



# అన్నమయ్య జిల్లా

## ఘనంగా వెస్టీజ్ ఆవిర్భావ దినోత్సవం




**కలికిరి,జూన్ 2 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** భారతదేశంలోని ప్రముఖ డైరెక్ట్ సెల్లింగ్ సంస్థ అయిన వెస్టీజ్ 22వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం కలికిరి పట్టణంలోని ధరణి హోటల్ సమీపంలోని వెస్టీజ్ కార్యాలయంలో పులి సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా వెస్టీజ్ సభ్యులు భారీ కేక్ కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఆనందోత్సాహాల మధ్య వేడుకలను జరుపుకున్నారు. అనంతరం కేక్‌ను సభ్యులకు పంపిణీ చేశారు. టపాసులు కాల్చి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వెస్టీజ్ సభ్యులు పులి సత్యనారాయణ రెడ్డి, భువనేశ్వర్ రెడ్డి, మల్లిక మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా లక్షలాది మంది ప్రజలకు ఆరోగ్యం, ఆర్థికాభివృద్ధి మరియు స్వయం ఉపాధి అవకాశాలను అందిస్తూ వెస్టీజ్ సంస్థ విశేష సేవలు అందిస్తోందన్నారు. గత 22 సంవత్సరాలుగా వినియోగదారుల విశ్వాసాన్ని సంపాదించుకుంటూ సంస్థ నిరంతర అభివృద్ధి సాధిస్తోందని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా మరింత మందికి ఉపాధి, ఆదాయ అవకాశాలను కల్పించేందుకు వెస్టీజ్ కృషి కొనసాగిస్తుందని తెలిపారు.కార్యక్రమంలో వెస్టీజ్ సభ్యులు సాయి, అనసూయ, సుమతి తదితరులు పాల్గొన్నారు. మహిళా సభ్యులు అధిక సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేశారు.వెస్టీజ్ కుటుంబ సభ్యులందరికీ 22వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, సంస్థ మరిన్ని విజయాలను సాధించాలని సభ్యులు ఆకాంక్షించారు.

## దోమ కాటు నివారణపై అవగాహన




**పీలేరు,జూన్ 2 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** పరిసరాల పరిశుభ్రతతోనే దోమల రహిత సమాజం సాధ్యమని, తలుపుల పి.హెచ్.సి ప్రధాన వైద్యాధికారులు డా:శ్రీగిరీష అన్నారు. మలేరియా మాసోత్సవాల్లో బాగంగా "చలి జ్వరమా ? - మలేరియా కావచ్చు" అంశముపై తలుపుల పిహెచ్ సి లో ఆశా కార్యకర్తలకు అవగాహన కల్పిస్తూ.. వ్యక్తికి జ్వరం చిన్న సమస్య కాదని,నిర్లక్ష్యం ప్రాణాంతక మని,జ్వరం వచ్చిన ప్రతిసారీ దోమ కాటు తో వచ్చే మలేరియా కావచ్చునని, చలితో కూడిన అధిక జ్వరం, బలహీనత, వాంతులు,తల ఒళ్ళు నొప్పులా, నిర్లక్ష్యం వహించకుండా వ్యాధి నిర్దారణ పరీక్షలు చేసుకొని సత్వర చికిత్స పొందాలని ఆశా కార్యకర్తల ద్వారా అన్ని పల్లెలో ప్రజలకు తెలియజే యాలని డా:గిరీష ఆశా డే సందర్భంగా కార్యకర్తలకు సూచించారు. ఈ జూన్ మాసమంతా మలేరియా వ్యతిరేక మసోత్సవాల్లో భాగంగా గ్రామాల్లో విస్తృత అవగాహన ప్రజలకు కల్పించాలని డిప్యూటీ హెచ్ఇఓ కొండయ్య సూచించి , తలుపుల పురవీ ధుల్లో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పిహెచ్ఎన్ కుసుమ,పర్యవేక్షకులు నాగమ్మ,రెడ్డెప్ప, ఏయన్ యం లు,సిహెచ్ఓ లు,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీబి వ్యాధిపై గ్రామాల్లో అవగాహన




**వాల్మీకిపురం,జూన్ 2 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** టీబి ఓడిపోతుంది దేశం గెలుస్తుంది అని జిల్లా టి. బి. నివారణ అధికారి డాక్టర్ రాధిక అన్నారు. మంగళవారం ఆశా డే లో భాగంగా చింతపర్తి పి. హెచ్. సి. ని తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుచు ప్రజలకు టి. బి ముక్త్ భారత్ కాంపెయిన్ లో భాగంగా క్షయ వ్యాధిపై సిబ్బంది గ్రామాల్లోకి వెళ్లి అవగాహన కల్పించాలని అన్నారు. ఇందులో భాగంగానే టి. బి. ముక్త్ భారత్ అభియాన్ 2.0ను ప్రారంభించారని తెలిపారు..టి. బి. వ్యాధి గ్రస్థులు ప్రపంచంలో ఉన్న దేశాలాన్నిటిలో కన్నా భారతదేశం లోనే ఎక్కువ మంది ఉన్నారని అన్నారు. ఈ వ్యాధి ఒకరి నుండి ఇంకొకరికి గాలి ద్వారా తుంపరల ద్వారా వ్యాప్తి చెందుతుంది. ఒక సూక్ష్మ క్రిమి ద్వారా వస్తుంది. రెండు వారాలకు పై బడి దగ్గు ఉండుట, ఛాతిలో నొప్పి, గస, ఆయాసం, గళ్ళ పడుతది, రక్తం గళ్ళ లో పడుతది, రాత్రి పూట జ్వరం వచ్చుట వంటి లక్షణాలు ఉంటే టి. బి వ్యాధి అని అనుమాన పడి ప్రభుత్వ ఆస్పత్రి లో గళ్ళ పరీక్షలు ఉచితంగా చేస్తారన్నారు. వ్యాధి నిర్ధారణ ఐతే ఆరు నెలలు మాత్రలు ఉచితంగా ఇవ్వడం జరుగుతుంది. మరియు ప్రధానమంత్రి పోషన్ యోజన పథకం కింద మంచి పౌష్టికహారం తినడానికి నెలకు రు 1000/-వారి ఖాతా లో జమ చేస్తారణి తెలిపారు. సై. టీబి పరీక్షలు క్షయ రోగి భందువులు ఏ. ఎన్. ఎమ్ దగ్గర చేయించుకుని ఒకవేళ పాజిటివ్ వస్తే టి. బి రాకుండా భవిష్యత్ లో మూడు నెలలు మాత్రలు తినాలని అన్నారు.టి. బి. రోగులకు పౌష్టికాహారం ఇవ్వడానికి దాతలు ముందుకు రావాలని కోరారు.గ్రామాల్లోకి వచ్చే 104వాహనాల దగ్గరే ఎక్సరే లు తీసి ఘ్ంబశ్రీబ??గుర్తించి చికిత్స చేయడం జరుగుతుంది అన్నారు.అనంతరం ప్లేకార్డ్స్, బ్యానర్స్ ప్రదర్శన చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో వైద్యులు డాక్టర్ జులేఖ బేగం,డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ,సి. హెచ్. ఓ. అరుణ డి. పి. సి. నాగిరెడ్డి,ఎస్. టి. ఎస్ నాగిరెడ్డి ఎమ్. పి. హెచ్. ఈ. ఓ సుధాకర్ రాజు, భూపతి,సి. హెచ్. ఓ లు, ఏ. ఎన్. ఎమ్ లు,,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం




**ములకలచెరువు,జూన్ 2 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** సమాజ ఆరోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న పారిశుద్ధ్య కార్మికులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా రాష్ట్ర డైరెక్టర్ డాక్టర్ ఎం. ఆదినారాయణ పేర్కొన్నారు. ఈ మేరకు హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో బురకాయల కోట సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు ఘన సత్కార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడుతూ శాలువాలతో సత్కరించి, నూతన వస్త్రాలు మరియు అల్పాహారాన్ని అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ ఆదినారాయణ మాట్లాడుతూ, గ్రామాలు మరియు పట్టణాలను పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర అమూల్యమన్నారు. ప్రజలు ఆరోగ్యంగా జీవించడానికి వారు ప్రతిరోజూ చేస్తున్న కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు. వారి సేవలను గుర్తించి గౌరవించడం ద్వారా సమాజంలో వారికి మరింత ప్రోత్సాహం లభిస్తుందన్నారు.పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమం కోసం హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఎల్లప్పుడూ కృషి చేస్తుందని, వారి హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బంది, హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ సభ్యులు, డాక్టర్ వన్నప్ప, సురేష్ బాబు, అంజాద్, మంజునాథ్ మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఒక్కడు పోలికకు సైనికుడే దొరికిందా





దర్శకుడు గుణశేఖర్ అంటే పరిచయం అక్కర్లేని పేరు. ఇప్పుడేదో ఫ్లాపుల్లో ఉన్నారు కానీ ఒక్కడు, చూడాలని ఉంది, రామాయణం, సొగసు చూడతరమా లాంటి సినిమాలను మూవీ లవర్స్ అంత సులభంగా మర్చిపోలేరు. డెబ్యూ మూవీ లాఠీకు కల్ట్ ఫాలోయింగ్ ఉంది. ఇంత టాలెంట్ ఉన్న ఈ క్రియేటివ్ డైరెక్టర్ ఈ మధ్య తన స్థాయికి తగ్గ కంటెంట్ ఇవ్వలేకపోతున్నారు. యుఫోరియాకి కాసింత హంగామా చేశారు కానీ థియేటర్లలో పనవ్వలేదు. ఓటిటిలో మరీ సూపర్ అనిపించే రెస్పాన్స్ రాలేదు. ఇదిలా ఉండగా తన పుట్టినరోజు సందర్భంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో గుణశేఖర్ ఇచ్చిన ఒక స్టేట్ మెంట్ చర్చకు దారి తీస్తోంది. ఒక్కడు స్టార్ ని దృష్టిలో పెట్టుకుని రాసుకోలేదని, అలా అయితే మహేష్ బాబుకి ఇంకో సైనికుడు అయ్యేదని బాంబు పేల్చారు. ఫలానా హీరోని దృష్టిలో పెట్టుకుని ఒక్కడు రాయకపోవచ్చు కానీ ఒక డిజాస్టర్ తో పోల్చడం ఏమిటని ఫ్యాన్స్ అడుగుతున్నారు. అంటే సైనికుడు మహేష్ ఇమేజ్ వల్లే పోయిందనే ఇన్ డైరెక్ట్ మీనింగ్ ఆయన మాటల్లో వస్తుందిగా. గతంలో ఒక్కడు రీ రిలీజ్ టైంలో లేదా పలు సందర్భాల్లో ఎక్కడా గుణశేఖర్ ఇలాంటి స్టేట్ మెంట్ ఇవ్వలేదు. కానీ హఠాత్తుగా ఇలా చెప్పడం మహేష్ అభిమానులకు చిన్న షాక్ ఇచ్చింది. ఎవరు ఔనన్నా కాదన్నా ఒక్కడు సబ్జెక్టు మహేష్ బాబు మీద పర్ఫెక్ట్ గా ప్లే అయ్యింది. వేరే ఎవరో చేసినా హిట్టయ్యేదేమో కానీ అజయ్ గా సూపర్ స్టార్ పెర్ఫార్మన్స్ దాన్ని ఎన్నో మెట్లు పైకి తీసుకెళ్లింది. అదే మేజిక్ ఇతర భాషల్లో విజయ్, పునీత్ రాజ్ కుమార్, అర్జున్ కపూర్ చేయలేకపోయారు. గుణశేఖర్ ఉద్దేశం ఏదైనా అర్థం మాత్రం ఇంకోలా వెళ్ళిపోయింది. ప్రస్తుతం నాలుగు కథలు సిద్ధం చేసుకున్నానని చెబుతున్న ఈ సీనియర్ దర్శకులు నెక్స్ట్ ఎవరితో చేస్తారనేది ఇంకా డిసైడ్ చేయలేదు. మూడు వందల కోట్ల బడ్జెట్ తనతో వర్కౌట్ కాదనే ఉద్దేశంతోనే హిరణ్యకసిపని డ్రాప్ అయ్యానని చెబుతున్న గుణశేఖర్ భవిష్యత్తులో దాన్ని టేకప్ చేయలేను అంటున్నారు. రుద్రమదేవి ఓ మోస్తరుగా ఆడినా శాకుంతలం దారుణంగా పోవడం దీనికి కారణం కావొచ్చు.




## 30 దాటాక కూడా రేస్‌లో ఉండాలంటే...



ఇండస్ట్రీలో హీరోయిన్ల కెరీర్ కు ఒక ఎక్స్ పైరీ డేట్ ఉంటుందనేది ఎప్పటినుంచో వినిపించే మాటే. పాతికేళ్ల నుంచి ముప్పై ఏళ్లు వచ్చే వరకు గ్లామర్ రోల్స్ తో బిజీగా ఉంటారు. ఆ వయసు దాటాక ఆఫర్లు మెల్లగా తగ్గిపోతుంటాయి. అయితే ఈ ఫార్ములాను బ్రేక్ చేసి లాంగ్ రన్ లో నిలబడాలని అనుపమ పరమేశ్వరన్ ఒక సరికొత్త రూట్ లో వెళ్తున్నట్లు కనిపిస్తోంది. కెరీర్ మొదట్లో ప్రేమమ్, శతమానం భవతి లాంటి సినిమాలతో పక్కింటి అమ్మాయి ఇమేజ్ తెచ్చుకుంది. అయితే అమ్మడి క్యూట్ నెస్ తోనే ఇంకో నాలుగైదేళ్లు ఈజీగా నెట్టుకురావచ్చు. కానీ 30 ఏళ్లు దాటాక అదే ఇమేజ్ కంటిన్యూ చేస్తే కొత్త హీరోయిన్ల పోటీలో వెనుకబడిపోయే ప్రమాదం ఉంది. అందుకే కేవలం గ్లామర్ మీద ఆధారపడకుండా, నటనకు స్కోప్ ఉన్న పాత్రల వైపు ఫోకస్ మార్చింది. విద్యాబాలన్, టబు లాంటి సీనియర్లు ముందే ట్రాక్ మార్చుకున్నారు కాబట్టే ఇప్పటికీ లీడ్ రోల్స్ దక్కించుకుంటున్నారు. ఇప్పుడు అనుపమ కూడా అదే దారిలో నడుస్తోంది. గత రెండేళ్లుగా అనుపమ ఎంచుకుంటున్న కథలు చూస్తే ఈ లాంగ్ టర్మ్ ప్లాన్ స్పష్టంగా అర్థమవుతుంది. కార్తికేయ 2 సక్సెస్ తర్వాత కమర్షియల్ ఆఫర్లు చాలానే వచ్చినా వాటన్నింటినీ పక్కన పెట్టింది. పరదా, లాక్ డౌన్, మరీచిక లాంటి లేడీ ఓరియెంటెడ్ కథలనే ఎంచుకుంది. ముఖ్యంగా 'మరీచిక'లో వెంకటలక్ష్మి క్యారెక్టర్ లో చేసిన ప్రయోగానికి ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇలాంటి క్యారెక్టర్స్ ఎంచుకోవడం వెనుక కొంత రిస్క్ కూడా లేకపోలేదు. కమర్షియల్ సినిమాలు వదిలేస్తే మార్కెట్ తో పాటు రెమ్యునరేషన్ కూడా తగ్గుతుంది. 'కిష్కింధపురి' మినహా మిగతా ప్రయోగాత్మక సినిమాలు బాక్సాఫీస్ దగ్గర పెద్దగా ఆకట్టుకోలేకపోయాయి. అయినా సరే తాత్కాలిక హిట్ల కోసం కాకుండా, నటిగా ఒక గుర్తింపు తెచ్చుకోవాలనే ఉద్దేశ్యంతోనే ఆ ప్రయోగాలు కంటిన్యూ చేస్తోంది. సాయి పల్లవి, కీర్తి సురేష్ లాంటి వాళ్లు కేవలం గ్లామర్ తోనే కాకుండా తమ టాలెంట్ తోనే ఇండస్ట్రీలో నిలబడ్డారు. ఇప్పుడు అనుపమ కూడా ఆ రూట్ నే ఫాలో అవుతోంది. 30 ఏళ్ల వయసులోనే ఇమేజ్ మార్చుకుని భవిష్యత్తు కోసం గట్టి పునాది వేసుకుంటోంది. కమర్షియల్ గా కొన్ని సినిమాలు వర్కౌట్ కాకపోయినా, క్రిటిక్స్ మెప్పు పొందితే భవిష్యత్తులో బలమైన పాత్రలు దక్కుతాయని నమ్ముతోంది.

## అస్సలు తగ్గనంటున్న గుణశేఖర్



సీనియర్ దర్శకుడు గుణశేఖర్‌ది ఎప్పుడూ సాహసోపేత ప్రయాణమే. కెరీర్ ఆరంభంలోనే 'బాల రామాయణం'తో పెద్ద రిస్క్ చేశారాయన. దర్శకుడిగా తన హవా తగ్గుతున్న టైంలో 'రుద్రమదేవి' లాంటి భారీ చిత్రాన్ని స్వీయ నిర్మాణంలో నిర్మించడం కెరీర్లోనే అతి పెద్ద సాహసం. ఆ సినిమా అటు ఇటు అయితే ఆయన కెరీర్ ముగిసిపోయేది కానీ.. ఎలాగోలా గట్టెక్కేశారు. కానీ ఆ తర్వాత మాత్రం ఆయనకు కలిసి రావడం లేదు. ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీయాలనుకున్న 'హిరణ్య కశ్యప' అటకెక్కేసింది. మరో పీరియడ్ మూవీ 'శాకుంతలం' చేదు అనుభవాన్ని మిగిల్చింది. తర్వాత 'యుఫోరియా' అనే యూత్ ఫుల్, సందేశాత్మక చిత్రం తీస్తే దానికీ ఆశించిన స్పందన రాలేదు. సమాజానికి అవసరమైన సినిమానే తీసినప్పటికీ.. కొన్ని లోటు పాట్ల వల్ల, రిలీజ్ టైమింగ్ సరిగా లేకపోవడం వల్ల 'యుఫోరియా' థియేటర్లలో సరిగా ఆడలేదు. ఐతే ఈటీవీ విన్ ద్వారా డిజిటల్‌గా రిలీజయ్యాక 'యుఫోరియా'కు వచ్చిన స్పందన తనలో కొత్త ఉత్సాహం తెచ్చిందని అంటున్నారు గుణశేఖర్. ఈ సినిమాను థియేటర్లలో చూడనందుకు సిగ్గుపడుతున్నామంటూ చాలామంది మెసేజ్‌లు కూడా చేశారని గుణశేఖర్ వెల్లడించారు.

## బడ్జెట్ బయటికి చెప్పడం రిస్కంటారా



మామూలుగా దర్శక నిర్మాతలు తమ సినిమాకు ఎంత ఖర్చు పెట్టినా బడ్జెట్ ని బాహాటంగా బయటికి చెప్పుకోరు. దానికి కారణాలు అనేకం. అలా ఓపెన్ చేయడం వల్ల సోషల్ మీడియా కాలంలో లేనిపోని తలనెప్పులు వస్తాయనే ఉద్దేశంతో ఈ టాపిక్ జోలికి పోరు. కాకపోతే బయట రకరకాల నెంబర్లు తిరుగుతూ ఉంటాయి. వాటిలో కొన్ని నిజాలు లేకపోలేదు. అలాంటి టైంలో ప్రొడ్యూసర్లు వాటిని ఖండించిన దాఖలాలు కూడా తక్కువే. అయితే బుచ్చిబాబు దీనికి భిన్నంగా వెళ్లిపోయారు. నిన్న విజయవాడలో జరిగిన పెద్ది ప్రీ రిలీజ్ ఈవెంట్ లో మాట్లాడుతూ ఉప్పెన 25 కోట్లలో తీశానని, కానీ పెద్దికి 350 కోట్ల దాకా అయ్యిందని అంత పెద్ద వేదిక మీద చెప్పేయడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. ఎందుకంటే ప్యాన్ ఇండియా స్థాయిలో దీనికి ఖర్చు పెట్టారని తెలుసు కానీ విజువల్ ఎఫెక్ట్స్ తక్కువగా ఉండే ఇలాంటి విలేజ్ డ్రామాకు ఇంత మొత్తం ఊహించనిది. అంటే దర్శకుడిగా రెండో సినిమాకే పధ్నాలుగు రెట్ల బడ్జెట్ పెరిగిపోయిందన్న మాట. ఇప్పుడీ మాటతో బుచ్చిబాబు మీద అంచనాలు మరింత ఎక్కువయ్యాయి. రేపు రాత్రి వాటిని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత పెరిగింది. ఇంటర్వ్యూలలోనే కాదు స్టేజి మీద కూడా బుచ్చిబాబు చాలా కాన్ఫిడెన్స్ చూపిస్తున్నారు. క్యాబ్ తదితర మాధ్యమాల్లో చూసినవాళ్లు ప్రశంసలు అందించారని బాహాటంగా ప్రకటిస్తున్నారు. ఇది కంటెంట్ మీద నమ్మకంతో చేసేదే అయినా హైప్ ఎక్కువగా ఉన్న ఇలాంటి టైంలో ఇంత పెద్ద స్టేట్ మెంట్లు ఇవ్వడం రిస్కే. టీమ్ చాలా ధీమాగా ఉంది. ఎంతైనా ఊహించుకోండి అంతకంతా పెద్ది మిమ్మల్ని మెప్పిస్తుందనే ఫీలింగ్ అందరిలోనూ కనిపిస్తోంది. నటీనటులు, సాంకేతిక నిపుణులు పబ్లిసిటీలో భాగమైపోయి తమ వంతుగా ఎంత చేయాలో అంతా చేశారు. భోపాల్, బెజవాడ ఈవెంట్లను ఇంత ఘనంగా నిర్వహించడం ద్వారా నిర్మాత తన వైపు నుంచి పూర్తి కంట్రిబ్యూషన్ ఇచ్చేశారు. ఇక మిగిలింది కంటెంట్ మాట్లాడ్డమే. రేపు అర్ధరాత్రికి ప్రేక్షకుల తీర్పు తెలిసిపోనుంది.



# బిజినెస్ న్యూస్



## 4 రోజుల నష్టాలకు బ్రేక్.. లాభాల్లో ముగిసిన సూచీలు



దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. ఉదయం నష్టాల్లో ట్రేడైన సూచీలు.. ఆఖరిలో కొనుగోళ్ల మద్దతు లభించి లాభాల్లో ముగిశాయి. ముఖ్యంగా ఐటీ, మెటల్, కన్స్యూమర్ డ్యూరబుల్ స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతు సూచీలకు కలిసొచ్చింది. దీంతో సూచీల నాలుగు రోజుల వరుస నష్టాలకు తెరపడింది. సెన్సెక్స్ ఉదయం 73,945.20 పాయింట్ల (క్రితం ముగింపు 74,267.34) వద్ద నష్టాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 73,815.12 వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. మధ్యాహ్నం తర్వాత పుంజుకొంది. ఇంట్రాడేలో 74,862.19 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 382.50 పాయింట్ల లాభంతో 74,649.84 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 100.95 పాయింట్ల లాభంతో 23,483.55 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 95.28గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో టీసీఎస్, ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, అదానీ పోర్ట్స్ టెక్ మహీంద్రా షేర్లు లాభపడ్డాయి. ఎన్టీపీసీ, యాక్సిస్ బ్యాంక్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్ షేర్లు నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 93.96 డాలర్ల వద్ద కొనసాగు తుండగా.. బంగారం 4528 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

## 2026 అవెంజర్ వచ్చేసింది : ధర ఎంతో తెలుసా?



ప్రముఖ వాహన తయారీ సంస్థ బజాజ్ ఆటో.. దేశీయ విఫణిలో సరికొత్త అవెంజర్ స్ట్రీట్ 220ను లాంచ్ చేసింది. దీని ప్రారంభ ధర రూ.1.30 లక్షలు (ఎక్స్ షోరూమ్). కంపెనీ తన స్ట్రీట్ 160 ఉత్పత్తిని నిలిపివేసిన తర్వాత.. ఈ 2026 మోడల్ విడుదల చేసింది. 2026 బజాజ్ అవెంజర్ స్ట్రీట్ 220 బైక్ ఎబోనీ బ్లాక్, కాక్‌టెయిల్ రెడ్ వైన్ అనే రెండు పెయింట్ స్కీమ్‌లలో లభిస్తుంది. ఎత్తైన హ్యాండిల్‌బార్, ముందుకు అమర్చిన ఫుట్‌పెగ్‌లతో, ఈ మోటార్‌సైకిల్ తన రిలాక్స్డ్ డిజైన్‌ను కొనసాగిస్తూ.. సౌకర్యవంతమైన రైడింగ్ పొజిషన్‌ను అందిస్తుంది. ఇది రౌండ్ హెడ్‌ల్యాంప్‌ను.. దానిపై ఫ్యూయల్ గేజ్‌తో కూడిన ఫ్యూయల్ ట్యాంక్ ప్రత్యేకమైన డిజైన్‌ను కూడా కలిగి ఉంది. అవెంజర్ 220 స్ట్రీట్‌లో 220 సీసీ ఎయిర్-ఆయిల్ కూల్డ్, సింగిల్-సిలిండర్ ఇంజిన్ ఉంది. ఇది 8,500 ఆర్పీఎం వద్ద 19 హార్స్ పవర్, 7,000 ఆర్పీఎం వద్ద 17 న్యూటన్ మీటర్ టార్క్ అందిస్తుంది. ఈ బైక్ 5 స్పీడ్ గేర్‌బాక్స్ ద్వారా వెనుక చక్రానికి పవర్ డెలివరీ చేస్తుంది. ఈ మోటార్‌సైకిల్‌కు ముందువైపు టెలిస్కోపిక్ ఫోర్కులు, వెనుకవైపు ప్రీలోడ్ సర్దుబాటుతో కూడిన రెండు షాక్ అబ్జార్బర్‌లు ఉన్నాయి. బ్రేకింగ్ విధులను ముందువైపు 280 మిమీ డిస్క్ బ్రేక్, వెనుకవైపు 130 మిమీ డ్రమ్ బ్రేక్ నిర్వహిస్తాయి. భద్రతను పెంచడానికి, ఈ మోటార్‌సైకిల్‌లో సింగిల్-ఛానల్ ఏబీఎస్ అమర్చారు.

## ప్రైమ్ యూజర్లకు షాక్.. అమెజాన్ మ్యూజిక్‌లో ఇక యాడ్స్




ప్రైమ్ యూజర్లకు అమెజాన్ షాకిచ్చింది. ఇన్నాళ్లు వీరికి ఉచితంగా లభిస్తున్న అమెజాన్ మ్యూజిక్‌లో ఇకపై అడ్వర్టైజ్‌మెంట్లు రానున్నాయి. ఒకవేళ యాడ్‌ఫ్రీ మ్యూజిక్, ఆఫ్‌లైన్ డౌన్‌లోడ్, ప్రీమియం క్వాలిటీ ఆడియో ఎక్స్‌పీరియన్స్ కావాలనుకునేవారు పెయిడ్ సబ్‌స్క్రిప్షన్ తీసుకోవాల్సి ఉంటుంది. ఇందుకోసం 'అమెజాన్ మ్యూజిక్ అన్‌లిమిటెడ్' పేరిట కొత్త ప్లాన్‌ను తీసుకొచ్చింది. అమెజాన్ మ్యూజిక్ సేవలను మూడు కేటగిరీలుగా విభజించింది. అమెజాన్ మ్యూజిక్ అన్‌లిమిటెడ్ అనేది ఇందులో పెయిడ్ ప్లాన్. దీంట్లో ప్రీమియం మ్యూజిక్, హై ఆడియో క్వాలిటీ ఫీచర్లు ఉన్నాయి. 100 మిలియన్ పాటలు, పాడ్‌కాస్ట్‌లు, హెచ్‌డీ, అల్ట్రా హెచ్‌డీ, స్పేషియల్ ఆడియో, డాల్బీ అట్మాస్ వంటి ఫీచర్లు లభిస్తాయి. ఇందుకోసం ప్రైమ్ యూజర్లు నెలకు రూ.99, నాన్-ప్రైమ్ యూజర్లు రూ.119 చొప్పున చెల్లించాల్సి ఉంటుంది. ప్రస్తుతానికి ఈ ప్లాన్‌ను ప్రైమ్ మెంబర్లకు ఆరు నెలల పాటు ఉచితంగా అందిస్తోంది. ఇక అమెజాన్ ప్రైమ్ సబ్‌స్క్రిప్షన్‌తో పాటు వచ్చే అమెజాన్ మ్యూజిక్‌కు ఎలాంటి డబ్బులూ చెల్లించనక్కర్లేదు. ఇందులో 100 మిలియన్ పాటలు, పాడ్‌కాస్ట్‌లు లభిస్తాయి. అయితే, అడ్వర్టైజ్‌మెంట్లు దర్శనమిస్తాయి. ఆఫ్‌లైన్ డౌన్‌లోడ్ సపోర్ట్‌ను నిలిపివేశారు. 'అమెజాన్ మ్యూజిక్ ఫ్రీ' పేరుతో ఉచిత ప్లాన్ త్వరలో భారత్‌లో అందుబాటులోకి రానుంది. అయితే, ఇందులో పెయిడ్ ప్లాన్‌తో పోలిస్తే పరిమిత ఫీచర్లు మాత్రమే ఉంటాయి. పైగా మధ్యమధ్యలో యాడ్స్ వస్తాయి. ఇప్పటికే పలు స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్‌లు ఫ్రీ, యాడ్ సపోర్ట్, ప్రీమియం ప్లాన్‌లను తీసుకొచ్చాయి. అమెజాన్ కూడా ఇప్పుడు అదే బాటలో పయనిస్తోంది.

## లేఆఫ్‌ల వేళ.. హెచ్1బీ టెకీలకు ఎన్విడియా కళ్లు చెదిరే ప్యాకేజీ



లేఆఫ్‌ల కారణంగా ఉపాధి కోల్పోయి అమెరికాలో నివసిస్తోన్న భారతీయ హెచ్-1బీ వీసాదారులు 60 రోజుల్లో మరో ఉద్యోగాన్ని వెతుక్కోవాల్సి ఉంటుంది. లేకపోతే ఆ దేశం నుంచి వెళ్లిపోవాల్సిన పరిస్థితి. టెక్ దిగ్గజ సంస్థలన్నీ ఉద్యోగాలకు కోత పెడుతూ, పెద్దగా నియామకాలు చేపట్టకపోవడంతో ఈ వీసాదారులు గందరగోళ పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. ఇలాంటి సమయంలో ఎన్విడియా (చీజఱఎఱ) విదేశీ టాలెంట్‌పై దృష్టిసారించింది. అందులోభాగంగా హెచ్-1బీ వీసాదారుల నియామకాల సంఖ్యను పెంచుతోంది. 2026లో మొదటి రెండు త్రైమాసికాలకు 1200 మంది హెచ్-1బీ కేటగిరీ కింద ఉద్యోగులను తీసుకునేందుకు కావాల్సిన అనుమతులు పొందింది. గతేడాది ఇదే సమయంలో ఆ సంఖ్య వెయ్యిగా ఉంది. ఫెడరల్ ఫైలింగ్స్ కంపెనీ ఈ వివరాలను పేర్కొంది. అమెరికాకు హెచ్-1బీ (ఎ-1దీ) టాలెంట్‌ను ఎక్కువగా అందిస్తోన్న దేశం భారత్. ఆ వీసాను పొందుతున్న విదేశీయుల్లో భారతీయుల వాటా 70 శాతానికి పైనే ఉంది. అంటే ఆ వీసా కింద నియామకాలు పెరిగితే.. లబ్ధిదారుల్లో ఎక్కువమంది భారతీయులే ఉండే అవకాశం ఉంది. ఎన్విడియా (చీజఱఎఱ) నియామకాల సంఖ్యను పెంచడమే కాకుండా.. ఇంజినీరింగ్, ఏఐ నిపుణులను తమ సంస్థలో చేర్చుకునేందుకు భారీగా వేతనాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉంది. ఒక ఇంజినీరుకు 3,91,000 డాలర్లు (సుమారు రూ.3.72 కోట్లు), రీసెర్చ్ సైంటిస్ట్‌లకు 3,56,500 డాలర్లు (రూ.3.39 కోట్లు), ప్రొడక్ట్ మేనేజర్‌కు రూ.3.61 కోట్లు, హార్డ్‌వేర్ ఇంజినీరింగ్ మేనేజర్లకు రూ.3.50 కోట్లు, ఇక డైరెక్టర్ స్థాయి పదవులకు అయితే రూ.4.64 కోట్ల వార్షిక వేతనాలను ఇవ్వనుంది. స్టాక్ గ్రాంట్స్, బోనస్ కాకుండానే ఈ వేతనాలు చెల్లించనున్నట్లు ఫైలింగ్స్‌లో వెల్లడించింది. టెక్ రోల్స్‌లో ఏఐ అల్గారిథమ్ ఇంజినీర్లు, ప్రిన్సిపల్ సిస్టమ్ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లకు డిమాండ్ ఎక్కువగా ఉంది. వారికి రూ.4 కోట్లకు పైగా వేతనాలు లభించనున్నాయి. ఏఐ రేసులో ముందువరుసలో ఉండేందుకు ఎన్విడియా చేస్తోన్న ప్రయత్నాల్లో భాగంగా.. సాఫ్ట్‌వేర్ ఇంజినీరింగ్, చిప్ డిజైన్, క్లౌడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, కస్టమర్ ఫేసింగ్ టెక్నికల్ రోల్స్‌లో ఈ నియామకాలు ఉండనున్నాయి. ఇదిలాఉంటే.. ఈ ఏఐ యుగంలో డేటా సెంటర్లకు అత్యాధునిక చిప్‌లను అందిస్తూ ప్రపంచంలోనే అగ్రగామి కంపెనీగా ఉన్న ఎన్విడియా.. ఇకపై వ్యక్తిగత కంప్యూటర్లకూ ఏఐ ఆధారిత సూపర్ చిప్‌ను అందించనుంది. మౌస్, కీబోర్డ్ అవసరం లేకుండా ఏఐ ఏజెంట్లే కంప్యూటర్‌ను ఆపరేట్ చేస్తాయి. దాదాపు 40 ఏళ్ల తర్వాత పర్సనల్ కంప్యూటర్ (పీసీ) చరిత్రలో జరుగుతున్న అతిపెద్ద మార్పు ఇది. 'ఆర్‌టీఎక్స్ స్పార్క్' పేరుతో ఈ ఏడాది చివరికి మార్కెట్లోకి రానున్న ఈ చిప్‌ను సోమవారం తైవాన్ రాజధాని తైపీలో ఎన్‌విడియా సీఈవో జెన్సెన్ హువాంగ్ ఆవిష్కరించారు.

## మున్నేటి తీరాన మామిడి తోటలో కాపలాదారు అనుమానాస్పద మృతి...



**నందిగామ జూన్02 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** నందిగామ పెద్ద బ్రిడ్జి సమీపంలోని మున్నేటి నది తీరాన ఉన్న మామిడి తోటలో కాపలాగా పనిచేస్తున్న వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందడం కలకలం రేపింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, ఆదాం (37) అనే వ్యక్తి కొంతకాలంగా ఆ తోటలో కాపలాదారుగా విధులు నిర్వహిస్తున్నాడు. గురువారం ఉదయం తోటలో అతను అపస్మారక స్థితిలో పడి ఉండడాన్ని గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. అనంతరం మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం నందిగామ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. ఘటనాస్థలంలో ఆధారాలను సేకరించిన పోలీసులు మృతికి గల కారణాలపై ఆరా తీస్తున్నారు. ప్రాథమికంగా ఇది అనుమానాస్పద మృతిగా భావిస్తున్న అధికారులు అన్ని కోణాల్లో విచారణ చేపట్టారు. మృతుడు ఆదాంకు భార్యతో పాటు ముగ్గురు కుమార్తెలు ఉన్నట్లు తెలిసింది. కుటుంబ పోషణ కోసం తోటలో కాపలాదారుగా పనిచేస్తున్న ఆదాం ఆకస్మిక మృతితో కుటుంబ సభ్యులు విషాదంలో మునిగిపోయారు. విషయం తెలిసిన బంధువులు, గ్రామస్తులు సంఘటనా స్థలానికి చేరుకుని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనతో పెద్ద బ్రిడ్జి పరిసర ప్రాంతాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి. పోస్టుమార్టం నివేదిక వచ్చిన తర్వాతే మృతికి గల అసలు కారణాలు వెల్లడయ్యే అవకాశం ఉందని పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## బెంగళూరుకు వెళ్లి రూ.30 వేల పింఛన్ అందజేత



**నందిగామ జూన్02 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తూ నందిగామ మండలం మాగల్లుకు చెందిన తలసేమియా బాధితుడికి వెటర్నరీ అసిస్టెంట్ స్వయంగా వెళ్లి పింఛన్ అందజేసిన ఘటన ప్రశంసలు అందుకుంటోంది. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో బాధ్యతతో పాటు మానవీయ కోణాన్ని చాటిన ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశమైంది. మాగల్లు గ్రామానికి చెందిన తమ్మిశెట్టి యశ్వంత్ కుమార్ తలసేమియా వ్యాధితో బాధపడుతూ ప్రస్తుతం బెంగళూరులోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. అనారోగ్య కారణాల వల్ల పింఛన్ ధ్రువీకరణ ప్రక్రియలో ప్రత్యక్షంగా హాజరు కాలేని పరిస్థితి నెలకొంది. దీంతో పింఛన్ నిలిచిపోయే అవకాశం ఉండటంతో సంబంధిత అధికారులు విషయాన్ని పరిశీలించారు. ఈ నేపథ్యంలో వెటర్నరీ అసిస్టెంట్ గుంటి సైదులు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. లబ్ధిదారుడి పరిస్థితిని అర్థం చేసుకున్న ఆయన స్వయంగా బెంగళూరుకు వెళ్లి యశ్వంత్ కుమార్‌ను కలిసి అవసరమైన ధ్రువీకరణ ప్రక్రియ పూర్తి చేశారు. అంతేకాకుండా మూడు నెలల పింఛన్‌కు సంబంధించిన రూ.30 వేల మొత్తాన్ని ఆయన చేతికి అందజేశారు. ఈ సేవ కోసం సైదులు దాదాపు 14 గంటల పాటు ప్రయాణించడం విశేషం. పింఛన్ రద్దు కాకుండా ఉండేందుకు, లబ్ధిదారుడికి ఇబ్బందులు కలగకుండా చూసేందుకు చేసిన ఈ కృషిపై కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉద్యోగి అయినప్పటికీ సేవాభావంతో వ్యవహరించి బాధిత కుటుంబానికి అండగా నిలిచారని కొనియాడారు. గ్రామస్థులు కూడా సైదులు చూపిన మానవత్వాన్ని అభినందిస్తూ ఆయన సేవా దృక్పథం ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అసలు ఉద్దేశం అర్హులైన వారికి సకాలంలో ప్రయోజనాలు అందించడమేనని, ఆ లక్ష్యాన్ని నిజం చేసే విధంగా గుంటి సైదులు వ్యవహరించారని స్థానికులు ప్రశంసించారు. ఆయన చేసిన ఈ సేవకు అన్ని వర్గాల నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

## నందిగామలో అక్రమ వెంచర్ల తొలగింపు...



**నందిగామ జూన్02 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** నందిగామ పట్టణంలో మున్సిపల్ అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన అక్రమ వెంచర్లపై నగర పంచాయతీ అధికారులు చర్యలు చేపట్టారు. పట్టణ అభివృద్ధికి విఘాతం కలిగించే విధంగా, నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటైన వెంచర్లను గుర్తించి తొలగించే కార్యక్రమాన్ని ముమ్మరం చేశారు. ఈ క్రమంలో రమణ కాలనీ నాగేంద్రస్వామి గుడి రోడ్డులోని కొన్ని అక్రమ వెంచర్లపై అధికారులు చర్యలు తీసుకోవడం స్థానికంగా చర్చనీయాంశమైంది. నగర పంచాయతీ కమిషనర్ జి. లోవరాజు ఆదేశాల మేరకు టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో మున్సిపల్ అనుమతులు లేకుండా భూ విభజనలు చేసి వెంచర్లుగా విక్రయిస్తున్నట్లు గుర్తించారు. అనంతరం సంబంధిత వెంచర్ల వద్దకు చేరుకున్న అధికారులు వాటిని తొలగించే ప్రక్రియ చేపట్టారు. నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన బోర్డులు, గుర్తింపులను తొలగించారు. ఈ సందర్భంగా టౌన్ ప్లానింగ్ అధికారి (టీపీఓ) శిరీష మాట్లాడుతూ, అనుమతులు లేని వెంచర్లలో ప్రజలు పెట్టుబడులు పెట్టే ముందు పూర్తి స్థాయిలో పరిశీలన చేయాలని సూచించారు. సంబంధిత భూమికి మున్సిపల్ లేదా పట్టణాభివృద్ధి సంస్థల అనుమతులు ఉన్నాయా లేదా అనే విషయాన్ని నిర్ధారించుకోవాలని కోరారు. కేవలం ప్రచారాలను నమ్మి భూములు కొనుగోలు చేస్తే భవిష్యత్తులో ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని హెచ్చరించారు. పట్టణ పరిధిలో అక్రమ లేఔట్లు, అనుమతులు లేని వెంచర్లపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజల ప్రయోజనాల దృష్ట్యా ఈ చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. అక్రమ వెంచర్లపై అధికారులు తీసుకున్న చర్యలు స్థానికుల్లో చర్చనీయాంశంగా మారాయి. పట్టణంలో ఇటువంటి చర్యలు కొనసాగితే అక్రమ నిర్మాణాలు, అనధికారిక భూ విక్రయాలకు అడ్డుకట్ట పడుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. మరోవైపు భూములు కొనుగోలు చేసే ముందు అధికారిక అనుమతులను తప్పనిసరిగా పరిశీలించాలని ప్రజలకు అధికారులు సూచిస్తున్నారు.

## పెనుగంచిప్రోలు చెరువును తలపిస్తున్న బైపాస్ రహదారి...



**నందిగామ జూన్02 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** పెనుగంచిప్రోలు బైపాస్ అంతర్గత రహదారి అధ్వాన్నంగా మారి స్థానికులు, వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. రెండు రోజుల క్రితం కురిసిన వర్షానికి రోడ్డుపై ఉన్న గుంతలు నీటితో నిండి చిన్నపాటి చెరువులను తలపిస్తున్నాయి. దీంతో ఈ మార్గంలో ప్రయాణించే వారు ప్రమాద భయంతో వణికిపోతున్నారు. రోడ్డంతా గుంతలు, బురదతో నిండిపోవడంతో ద్విచక్ర వాహనదారులు నిత్యం అవస్థలు పడుతున్నారు. నీటితో నిండిన గుంతల లోతు అంచనా వేయలేక వాహనాలు అదుపు తప్పి ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా రాత్రి వేళల్లో గుంతలు కనిపించకపోవడంతో ప్రమాదం మరింత పెరుగుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు కురిసిన ప్రతిసారి ఇదే దుస్థితి ఏర్పడుతున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. రహదారి మరమ్మతుల కోసం పలుమార్లు విజ్ఞప్తులు చేసినా ఫలితం లేకపోయిందని వాపోతున్నారు. చిన్నపాటి అజాగ్రత్త కూడా ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందని పేర్కొంటున్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అధికారులు తక్షణమే స్పందించి రహదారికి మరమ్మతులు చేపట్టాలని, గుంతలను పూడ్చి వాహనాల రాకపోకలకు అనుకూలంగా మార్చాలని స్థానికులు కోరుతున్నారు.. నీటితో నిండిన గుంతలు కనిపించక వాహనాలు జారిపడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో ఈ రహదారిపై ప్రయాణం మరింత ప్రమాదకరంగా మారిందని చెబుతున్నారు. వర్షాలు కురిసినప్పుడల్లా ఇదే పరిస్థితి నెలకొంటున్నప్పటికీ శాశ్వత పరిష్కారం చూపడం లేదని స్థానికులు వాపోతున్నారు. ప్రమాదాలు జరిగే ముందే అధికారులు స్పందించి రహదారికి మరమ్మతులు చేపట్టి గుంతలను పూడ్చాలని కోరుతున్నారు.

## వత్సవాయి నకిలీ పత్తి విత్తనాల దందాపై రైతుల ఆందోళన




**నందిగామ జూన్02 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** వత్సవాయి మండలంలో నకిలీ పత్తి విత్తనాల విక్రయాలు జరుగుతున్నాయంటూ రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొందరు అక్రమార్కులు రైతులను మోసం చేస్తూ నకిలీ విత్తనాలను విక్రయిస్తున్నారని ఆరోపిస్తున్నారు. గత ఏడాది ఓ రైతు ఇటువంటి విత్తనాల కారణంగా నష్టపోయిన ఘటనను వారు గుర్తు చేస్తున్నారు. వ్యవసాయ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో నకిలీ విత్తనాల విక్రయాలు పెరిగే అవకాశముందని రైతులు చెబుతున్నారు. కేంద్ర ప్రభుత్వం నిషేధించిన బీటీ-3, జన్యు మార్పిడి (జీఎం), హెచ్‌బీటీ పత్తి విత్తనాలను కొందరు రహస్యంగా విక్రయిస్తున్నట్లు ఆరోపిస్తున్నారు. ఈ విత్తనాల వల్ల ఆశించిన దిగుబడులు రాక రైతులు ఆర్థికంగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు, విజిలెన్స్ బృందాలు విత్తనాల దుకాణాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి నకిలీ విత్తనాల విక్రయాలను అరికట్టాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. నకిలీ విత్తనాలను విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు రైతులకు నాణ్యమైన, ధ్రువీకరించిన విత్తనాలు అందుబాటులో ఉంచాలని కోరుతున్నారు.

## విజయవాడలో 'పెద్ది' ఈవెంట్

: క్యూఆర్ కోడ్స్, స్మార్ట్ ప్లానింగ్‌తో వాహనదారుల దిల్ ఖుష్!



**విజయవాడ , జూన్02 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** నగరంలో ఇటీవల జరిగిన 'పెద్ది' సినిమా ప్రీ-రిలీజ్ ఈవెంట్ భారీ జనసందోహం మధ్య వైభవంగా ముగిసింది. అయితే, ఇంతపెద్ద ఎత్తున జనం తరలివచ్చినప్పటికీ, నగరంలో ఎక్కడా ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు తీసుకున్న ముందస్తు చర్యలు వాహనదారులను ఎ ం త ే గ ా న ో ఆకట్టుకున్నాయి. ట్రాఫిక్ డీసీపీ షరీనా బేగం ప్రత్యక్ష పర్యవేక్షణలో, ట్రాఫిక్ ఏసీపీలు అత్యంత పక్కా ప్రణాళికతో రంగంలోకి దిగారు. సాధారణ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, వేడుకకు వచ్చే వారికి సులువుగా మార్గనిర్దేశం చేసేందుకు వినూత్నంగా ాు= కోడ్‌లతో కూడిన ప్లకార్డులను ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేశారు. వాహనదారులు ఈ క్యూఆర్ కోడ్‌లను స్కాన్ చేయడం ద్వారా నేరుగా తమకు కేటాయించిన పార్కింగ్ ప్రాంతాలకు చేరుకునేలా డిజిటల్ రూట్ మ్యాప్‌లను అందుబాటులో ఉంచారు. ''సాంకేతికతను వాడుకుంటూ ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, నిర్వహణే లక్ష్యంగా విజయవాడ పోలీసులు చేపట్టిన ఈ ముందుచూపు చర్య అద్భుతం.'' అని నగర వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ స్మార్ట్ పోలీసింగ్ విధానంపై సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి.

## బాపట్ల జిల్లాకు దుగ్గిరాల గోపాల కృష్ణయ్య పేరు పెట్టాలి



**చీరాల జూన్02 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** భారత స్వాతంత్ర్య సమరయోధుడు, చీరాల-పేరాల ఉద్యమ నాయకుడు దుగ్గిరాల గోపాలకృష్ణయ్య 137వ జయంతి వేడుకలు మంగళవారం స్థానిక ఎన్. ఆర్ పీఎం హైస్కూల్ గ్రౌండ్ లో జరిగాయి. చీరాల ఎం ఆర్ పి యం హైస్కూల్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధి పోలుదాసు రామకృష్ణ మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్య చరిత్రలో కీలక పాత్ర పోషించిన దుగ్గిరాల గోపాలకృష్ణయ్య పేరును బాపట్ల జిల్లాకు పెట్టాలని డిమాండ్ చేశారు.

## సమాజాన్ని తప్పుదోవ పట్టించే కంటెంట్‌పై యూట్యూబ్ ఛానెళ్ల నియంత్రణకు ఏ ఐ ఎన్ ఈ ఎఫ్, ఏ పి జే యు డిమాండ్!




**మచిలీపట్నం జూన్02 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** జాతీయ స్థాయిలో కొన్ని యూట్యూబ్ ఛానెళ్లు కనీస బాధ్యత లేకుండా పనికట్టుకుని నియంత్రణ లేకుండా చేస్తున్న యు ట్యూబ్ ప్రసారాలు దేశ సమగ్రతకు హానికరంగా మారినందున, వాటిని నియంత్రించడానికి కేంద్రం వెంటనే చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియా న్యూస్ పేపర్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (ఏఐఎన్ఈ ఎఫ్), ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఏపీజేయూ) డిమాండ్ చేశాయి. మంగళవారం ఇక్కడ ఒక ప్రకటనలో ఏఐఎన్ఈఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు చలాది పూర్ణచంద్రరావు, ఏపీజేయూ అమరావతి రాజధాని ప్రాంత అధ్యక్షుడు పొక్కులూరి సుబ్బారావు ఆ ప్రకటనలో ,పుట్టగొడుగుల్లా పెరిగిపోతున్న కొన్ని యూట్యూబ్ ఛానెళ్లపైనా, తప్పుదోవ పట్టించే, తప్పుడు వార్తల వ్యాప్తిపైనా తమ ఆందోళనను వ్యక్తం చేశారు. కొన్ని యూట్యూబ్ ఛానెళ్లు ప్రసారం చేస్తున్న వార్తలు జాతీయ భద్రతకే కాకుండా దేశ సమగ్రతకు కూడా హానికరంగా ఉన్నాయని వారు అన్నారు. "చాలా యూట్యూబ్ ఛానెళ్లు పాత్రికేయ నైతిక విలువలను, నిబంధనలను పాటించకుండా తమకు నచ్చినట్లుగా ఇష్టానుసారంగా వార్తలను ప్రసారం చేస్తున్నాయి. అటువంటి యూట్యూబ్ ఛానెళ్లను నియంత్రించడం కేంద్రానికి అత్యవసరం అన్నారు. ప్రభుత్వం ప్రతి యూట్యూబ్ ఛానెల్ను, అవి ప్రసారం చేసే కంటెంటు ని పర్యవేక్షించాలి,"తద్వారా దేశభద్రత, దేశ సమగ్రతలు పరిరక్షించాలని జర్నలిస్ట్ యూనియన్ నాయకులు స్పష్టం చేశారు. కొన్ని యూట్యూబ్ ఛానెళ్లు సామాజిక ఉద్రిక్తతలకు, శాంతిభద్రతల సమస్యలకు దారితీసే విధంగా వార్తలను ప్రసారం చేస్తున్నాయని వారు ఆరోపించారు. ఏ ఐ ఎన్ ఈ ఎఫ్ మరియు ఏ పి జే యు నాయకులు ఆ ప్రకటనలో కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి అలాంటి వాటికి అడ్డాగా ఉన్న యు ట్యూబ్ యాప్ ను దేశంనుండి నిషేధించాలని లేదా నియంత్రించాలని వారు డిమాండ్ చేశారు.

## దాచేపల్లి యార్డులో మిర్చికి భారీ ధర



**గురజాలజూన్02 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** దాచేపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులో మంగళవారం మిర్చి ధరలు రికార్డు స్థాయికి చేరాయి. సూపర్-10 రకం మిర్చి క్వింటాల్‌కు రూ. 25,500, తేజ రకం మిర్చి రూ. 21,850కు విక్రయించబడింది. ధరలు అనుకూలంగా ఉండటంతో రైతులు కోల్డ్ స్టోరేజీల్లో నిల్వ ఉంచిన మిర్చిని విక్రయించేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఈ ఏడాది మిర్చికి మంచి గిరాకీ, ఆశాజనకమైన ధరలు లభిస్తుండటంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## వైసీపీ రాష్ట్ర రైతు కార్యదర్శి కి సన్మానం



**మడకశిర జూన్02 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** మడకశిర మండలం చందకచర్ల గ్రామానికి చెందిన వైకాపా నాయకుడు ఎస్. రామిరెడ్డిని పార్టీ అధిష్టానం రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శిగా నియమించింది. ఈ నియామకం సందర్భంగా, మంగళవారం రామిరెడ్డిని వైకాపా స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యుడు వైసీ గోవర్ధన్ రెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్ వింగ్ కార్యదర్శి నాగభూషణ్ రెడ్డి ఘనంగా సన్మానించారు. రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పోరాడుతానని రామిరెడ్డి ఈ సందర్భంగా తెలిపారు.


**అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్ (ఆర్సిల్)**
**వివిధ ఆర్సిల్ ట్రస్టులకు ట్రస్టీగా వ్యవహరిస్తున్న హోదాలో**
**ఆర్సిల్ కార్యాలయం: ది రూబీ, 10వ అంతస్తు, 29, సేనాపతి బాపట్ మార్గ్, దాదర్ (పశ్చిమ), ముంబై-400 028**
**వెబ్‌సైట్: HTTPS://AUCTION.ARCIL.CO.IN; CIN-U65999MH2002PLC134884**

**ఆర్థిక ఆస్తుల సెక్యూరిటైజేషన్ మరియు పునర్నిర్మాణ మరియు సెక్యూరిటీ ఆసక్తుల అమలు చట్టం, 2002 (SARFAESI చట్టం) మరియు సెక్యూరిటీ ఆసక్తుల (అమలు) నియమాలు, 2002లోని నియమాలు 6, 8 & 9ల క్రింద అధికారాలను ఉపయోగించి ఆన్‌లైన్ ఇ-వేలం ద్వారా అమ్మకం కోసం ప్రజా ప్రకటన. సెక్యూరిటీ ఆసక్తుల (అమలు) నియమాలు, 2002లోని నియమాలు 6, 8 & 9లతో కలిపి చదవాలి.**

సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు) / హామీదారు(లు) / తనఖాదారు(లు)కు ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా, వివిధ ఆర్సిల్ ట్రస్టులకు ("ARCIL") ట్రస్టీ హోదాలో వ్యవహరిస్తున్న అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్‌కు (రిజిస్టర్డ్ అసైన్‌మెంట్ అగ్రిమెంట్ల ద్వారా ఆర్థిక ఆస్తి అప్పగింతకు అనుగుణంగా) తనఖా/చార్జ్ చేయబడిన, క్రింద వివరించబడిన స్థిరాస్తి(లు)ను, బకాయి ఉన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఛార్జీలు మరియు ఖర్చులు మొదలైనవాటితో పాటుగా వసూలు చేయడం కోసం, క్రింద వివరించిన విధంగా, ఆన్‌లైన్ ఇ-వేలం పద్ధతిలో "యథాతథంగా", "ఉన్నది ఉన్నట్లుగా", "ఏది ఉంటే అది" మరియు "ఎటువంటి ఆధారం లేకుండా" అనే ప్రాతిపదికన అమ్మడం జరుగుతుంది. ఈ అమ్మకం, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (అమలు) నియమాలు , 2002లోని నియమాలు 6, 8 మరియు 9లతో కలిపి చదవబడిన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ("చట్టం") యొక్క నిబంధనల ప్రకారం జరుగుతుంది. ("నియమాలు").

| రుణగ్రహీత పేరు / సహ-రుణగ్రహీత/లు / హామీదారు/లు / తాకట్టుదారు/లు | రుణ ఖాతా సంఖ్య & విక్రయిస్తున్న బ్యాంకు | ట్రస్ట్ పేరు | 19-04-2022 తేదీన జారీ చేసిన సర్ఫేసి నోటీసు ప్రకారం బకాయి మొత్తం | స్వాధీన రకం మరియు తేదీ / తనిఖీ తేదీ / ఆస్తి రకం మరియు ప్రాంతం | ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) / రిజర్వ్ ధర / ఈ-వేలం తేదీ మరియు సమయం |
|---|---|---|---|---|---|
| రుణగ్రహీత: రామ గంగి రెడ్డి పాలెంపల్లి సహ రుణగ్రహీత: గంగాదేవి పాలెంపల్లి, పాలెం పల్లె రామ సుబ్బమ్మ | LP0000000021240 వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ (VHFC) | ఆర్సిల్-ట్రస్ట్-2025-018 | 05-04-2022 నాటికి రూ. 23,11,658/- + దానిపై అదనపు వడ్డీ + న్యాయ ఖర్చులు. | భౌతిక తేదీ 23-06-2025 / అభ్యర్థన మేరకు ఏర్పాటు చేయబడుతుంది / ఎ.సి 0.03 సెంట్లు 710 చదరపు లింకులు లేదా 179.56 చదరపు గజాలు | రూ. 2,65,200/- (రెండు లక్షల అరవై ఐదు వేల రెండు వందల రూపాయలు మాత్రమే) / రూ. 26,52,000/- (ఇరవై ఆరు లక్షల యాభై రెండు వేల రూపాయలు మాత్రమే) / 17-07-2026 న సాయంత్రం 5:00 గంటలకు |

వేలం వేయబడుతున్న సెక్యూర్డ్ ఆస్తి వివరాలు: సర్వే నెం 363, డోర్ నెం 80/24 (అసెస్మెంట్ నెం 1013067473), రూకావారిపల్లి, పాలెంపల్లి ఏరియా, కడప మున్సిపల్ కార్పొరేషన్, కడప, ఆంధ్రప్రదేశ్ 516001. 0.03 ఎకరాల 710 చదరపు లింకులు లేదా 179.56 చదరపు గజాల విస్తీర్ణంలో ఉంది. సరిహద్దులు- తూర్పు వైపు: * రోడ్డు, పడమర వైపు: * రోడ్డు, ఉత్తరం వైపు: * సి షెడ్యూల్ ఆస్తి, దక్షిణం వైపు: * అబ్బిరెడ్డి గారి ఇల్లు

| | | | |
|---|---|---|---|
| ARCIL కు తెలిసిన పెండింగ్ వ్యాజ్యాలు | లేదు | ARCILకు తెలిసిన భారాలు/బకాయిలు | లేదు |
| బిడ్ సమర్పించడానికి చివరి తేదీ | అదే రోజు వేలానికి 2 గంటల ముందు | బిడ్ పెంపు మొత్తం: | బిడ్ పత్రంలో పేర్కొన్న విధంగా |
| డిమాండ్ డ్రాఫ్ట్ ఈ పేరు మీద తయారు చేయాలి పేరు మీద: | ఆర్సిల్-ట్రస్ట్-2025-018 | సమాన విలువకు చెల్లించబడుతుంది | |
| RTGS వివరాలు | ఆర్సిల్-ట్రస్ట్-2025-018, ట్రస్ట్ ఖాతా నెం: 57500001745590, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్, బ్రాంచ్: కమలా మిల్ ఎక్స్‌టెన్షన్ సెంటర్, ముంబై, ఐఎఫ్ఎస్‌సి కోడ్: HDFC0000542 | | |
| సంప్రదించవలసిన వ్యక్తి పేరు మరియు నంబర్ | అర్పిత్ చౌదరి ARPIT.CHOUDHARY@VASTUHFC.COM; | | |

నిబంధనలు మరియు షరతులు:

1. ఈ వేలం అమ్మకం HTTPS://AUCTION.ARCIL.CO.IN వెబ్‌సైట్ ద్వారా ఇ-వేలం పద్ధతిలో, బిడ్ పత్రంలోని నిబంధనలు మరియు షరతులకు అనుగుణంగా, మరియు అందులో పేర్కొన్న విధానం ప్రకారం నిర్వహించబడుతోంది.
2. ఇంటర్నెట్ కనెక్టివిటీ, నెట్‌వర్క్ సమస్యలు, సిస్టమ్ క్రాష్ అవ్వడం, విద్యుత్ వైఫల్యం మొదలైన వాటికి అధీకృత అధికారి ("AO")/ ARCIL బాధ్యత వహించరు.
3. వేలం యొక్క ఏ దశలోనైనా, AO ఎటువంటి కారణం చెప్పకుండా మరియు ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా బిడ్/ఆఫర్‌ను ఆమోదించవచ్చు/తిరస్కరించవచ్చు/సవరించవచ్చు/రద్దు చేయవచ్చు లేదా వేలాన్ని వాయిదా వేయవచ్చు.
4. విజయవంతమైన కొనుగోలుదారు/బిడ్డర్, వర్తించే చట్టం ప్రకారం, తనకు/ఆమెకు/దానికి అనుకూలంగా హామీ ఇవ్వబడిన ఆస్తిని బదిలీ చేయడానికి/అప్పగించడానికి చెల్లించాల్సిన ఏవైనా చట్టబద్ధమైన బకాయిలు, పన్నులు, రుసుములు, కొనుగోలు విలువపై వర్తించే GST, స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజులు మొదలైనవాటిని భరించాలి.
5. వేలం వేయాలనుకునే బిడ్డర్లు, తమ బిడ్‌ను సమర్పించే ముందు, హామీగా ఉంచిన ఆస్తిపై ఉన్న భారాలు, దాని యాజమాన్య హక్కు మరియు చట్టబద్ధమైన బకాయిలతో సహా, ఆ హామీ ఆస్తులను ప్రభావితం చేసే క్లెయిమ్‌లు/హక్కులు/బకాయిలు మొదలైన వాటికి సంబంధించి తమ సొంత స్వతంత్ర విచారణలు/సముచిత పరిశీలన చేసుకోవాలి. ఈ వేలం ప్రకటన ARCIL యొక్క ఎలాంటి నిబద్ధతను లేదా ప్రాతినిధ్యాన్ని ఏర్పరచదు మరియు ఏర్పరచబోదు. ARCIL యొక్క అధీకృత అధికారి ఏవైనా మూడవ పక్షం క్లెయిమ్‌లు/హక్కులు/బకాయిలకు ఏ విధంగానూ బాధ్యత వహించరు.
6. వార్తాపత్రికలో ప్రచురించబడిన వేలం ప్రకటనలో పేర్కొన్న వివరాలు, దిగువ సంతకం చేసిన వారి సమాచారం మేరకు ఉత్తమంగా తెలియజేయబడ్డాయి; అయినప్పటికీ, ఏవైనా పొరపాట్లు, తప్పుడు ప్రకటనలు లేదా లోపాలకు దిగువ సంతకం చేసిన వారు బాధ్యత వహించరు.
7. సదరు బకాయిలకు బాధ్యత వహించే రుణగ్రహీతలు/హామీదారులు/తాకట్టుదారులు, పైన పేర్కొన్న వేలం అమ్మకం నిర్వహణ గురించి, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (అమలు) నియమాలలోని 8 మరియు 9 నిబంధనల ప్రకారం ఈ అమ్మకం ప్రకటనను ఒక నోటీసుగా పరిగణించాలి.
8. పైన షెడ్యూల్ చేయబడిన వేలం ఏ కారణం చేతనైనా విఫలమైన పక్షంలో, నియమాలు మరియు చట్టంలోని నియమం 8(5) నిబంధనల ప్రకారం ఏదైనా ఇతర పద్ధతుల ద్వారా భద్రపరచబడిన ఆస్తిని విక్రయించే హక్కు ARCILకి ఉంటుంది.

**స్థలం: కడప**
**తేదీ : : 03.06.2026**

**సంతకం/-**
**అధీకృత అధికారి**
**ఆస్తి పునర్నిర్మాణ కంపెనీ (ఇండియా) లిమిటెడ్.**

